

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## ప్రజలకు మంచి చేసినందుకు కక్షగట్టిన సైకో వేసాడు



# న్యాయానికి సంకెళ్లు

అక్టోబర్ 15, 2023...

## ప్యాలెస్ లోని పిచ్చి జగన్ కుట్రలు దేశానికి చాటేలా

## రాత్రి 7:00 గంటల నుండి 7:05 వరకు

5 నిమిషాల పాటు... 5 కోట్ల ఆంధ్రులు ఒక్కటిగా...
చంద్రబాబు గారికి సంఘీభావం తెలుపుతూ...
మీ చేతులకు తాళ్లతోనో, రిబ్బన్లతోనో,
గుడ్డతోనో సంకెళ్లు వేసుకోండి.
ఇళ్ల నుంచి వాకిళ్లు ,
బాల్కనీలు, వీధుల్లోకి
వచ్చి పిచ్చి జగన్ కి చూపించండి

దాన్ని వీడియో తీసి
సోషల్ మీడియాలో షేర్ చేయండి

బాబుతో నేను

**#NyayanikiSankellu**

ఆదివారం 15 అక్టోబర్ 2023
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

45 ఏళ్ళ నా రాజకీయ జీవితం మీద మచ్చ వేయడానికి ఎన్నో కుట్రలు జరిగాయి. కానీ ఎవరివల్లా కాలేదు. ఎందుకంటే నిప్పులా బతికా. తెలుగు ప్రజల బాగు గురించి ఆలోచించడం తప్ప, నాకు మరొక ధ్యాస ఉండదు. ప్రజల గురించి పోరాడుతున్నా కాబట్టే అక్రమ అరెస్టులు. ఇవి ఏవీ నన్ను, నా ప్రజల నుండి వేరుచేయలేవు. ప్రభుత్వ అక్రమాలపై నా పోరాటాన్ని ఆపలేవు. అంతిమంగా గెలిచేది ప్రజాస్వామ్యమే.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

చంద్రబాబును వీడియో తీసిన వారిపై చర్యలు తీసుకోండి
డీజీపీకి ఎంపీ కనకమేడల లేఖ
2
ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ తక్షణమే చేపట్టాలి
సీఎంకి నారా లోకేష్ లేఖ
2
చంద్రబాబు ఆరోగ్యంపై వెకిలి మాటలా?
సజ్జలపై మండిపడ్డ బొండా ఉమా
3



## చంద్రబాబు ఆరోగ్యంపై
# జగన్ ప్రభుత్వం దొంగాట!

- వైద్యుల నివేదికతో వెల్లడైన డొంకు
- డీ హైడ్రేషన్‌తో పాటు, శరీరంలోని పలు భాగాల్లో దద్దుర్లు, స్కిన్ ఎలర్జీ
- చల్లని వాతావరణంలో ఉంచాలని వైద్యుల సిఫార్సు
- గుండెపైనా ప్రభావం చూపుతుందని వ్యక్తిగత వైద్యుల ఆందోళన
- సౌకర్యాలు, చికిత్సపై జైళ్లశాఖ డీఐజీని నిలదీసిన లోకేష్
- బదులివ్వకుండా దురుసుగా వ్యవహరించిన డీఐజీ
- ములాఖత్ అనంతరం మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయిన లోకేష్, భువనేశ్వరి

రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న చంద్రబాబు ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు, పార్టీ నేతల అనుమానాలు నిజమేనని నిర్ధారణ అయింది. ఈ నెల 12వ తేదీన ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన నివేదికలో ఆయన తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నట్లు వెల్లడయింది. ఒళ్లంతా దద్దుర్లతో స్కిన్ అలర్జీ తీవ్రస్థాయిలో ఉన్నట్లు బయటపడింది. ఈ నివేదిక గురించి తెలుసుకున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, చంద్రబాబుకు అందిస్తున్న చికిత్సపై జైళ్ల శాఖ డీఐజీని నిలదీయటంతో ఆయన సరైన సమాధానం ఇవ్వకపోగా అసహనం వ్యక్తం చేశారు. శనివారం ములాఖత్‌లో చంద్రబాబును చూసి భువనేశ్వరి, లోకేష్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.

- మిగతా 2లో..

# న్యాయానికి సంకెళ్లు

**నేటి రాత్రి చేతులు కట్టేసుకుని నిరసన తెలపాలని లోకేశ్ పిలుపు**



అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ నేపథ్యంలో, ఇటీవల టీడీపీ హైకమాండ్ వినూత్న నిరసనలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. టీడీపీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా మోత మోగిద్దాం, కాంతితో క్రాంతి కార్యక్రమాలు చేపట్టాయి. ప్లేట్లు కొట్టడం, విజిల్స్ ఊదడం, హారన్లు మోగించడం... ఇళ్లలో లైట్లు ఆపేసి బయటికొచ్చి దీపాలు, కొవ్వొత్తులు వెలిగించడం వంటి చర్యల ద్వారా చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు.

- మిగతా 2లో..

## చంద్రబాబుకు మద్దతుగా..
# లెట్స్ మెట్రో ఫర్ సీబీఎన్!

- భారీగా తరలివచ్చిన అభిమానులు
- ఎక్కడికక్కడ అడ్డుకున్న పోలీసులు, నిరసనకారులపై లాఠీఛార్జ్
- పలు మెట్రో స్టేషన్ల మూసివేత

5



# చెలరేగిన రోహిత్

**పాకిస్తాన్‌పై భారత్ ఘనవిజయం**




5

# ఏపీ హేట్స్ జగన్..! ఎందుకు?

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని
# రాజారెడ్డి పేరున మార్చినందుకు!



- పౌరుల ప్రాథమిక హక్కుల ఉల్లంఘన
- ప్రతిపక్షాల గొంతు నొక్కటం
- బడుగు, బలహీన వర్గాలపై నిరంతర దాడులు
- సహజ వనరులు, రాష్ట్ర సంపద దోపిడి
- పౌరుల గౌరవ జీవనానికి విఘాతం
- పవిత్ర డాక్టర్ అంబేద్కర్ రచిత రాజ్యాంగానికి తూట్లు

భారత రాజ్యాంగం ఒక అత్యంత పవిత్ర గ్రంథం వంటిది. స్వతంత్ర భారత దేశం ఎంచుకున్న ప్రగతి దిశలో వడివడిగా అడుగులు వేయటానికి సామాజిక, ఆర్థిక, రాజకీయ బాటలు చూపిన ఒక సైద్ధాంతిక కోశం మన రాజ్యాంగం. దీని రచనకు ప్రధాన కారకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్. భారతదేశ సామాజిక, ఆర్థిక వైవిధ్యాల నేపథ్యంలో నవ భారతం ఎదుర్కొంటున్న సకల సమస్యల సామరస్య పరిష్కారానికి దిశా, నిర్దేశం చేసేందుకు రూపొందించబడినందున ప్రపంచంలోనే మన రాజ్యాంగం అత్యంత పొడవైనదిగా సంతరించుకుంది.

- మిగతా 4లో..

# చంద్రబాబు ఆరోగ్యంపై వెకిలి మాటలా?

## సజ్జలపై మండిపడ్డ బొండా ఉమా

- అధికార మదంతో, అహంకారంతో మాట్లాడుతున్న సజ్జల
- చంద్రబాబు ఆరోగ్యపరిస్థితిపై తక్షణమే గవర్నర్ జోక్యం చేసుకోవాలి
- వైద్య సేవలు, కనీస సదుపాయాలు పొందడం చంద్రబాబు హక్కు
- దాన్ని కాదనే అధికారం సజ్జలకు, జైలు అధికారులకు లేదు.
- చంద్రబాబు ఆరోగ్యం గురించి ఆయన భార్య, కోడలికంటే తాడేపల్లి తబలా బృందానికి బాగా తెలుసా?
- జైల్లో ఉండి కుట్రలకు పాల్పడటం, రాజకీయాలు చేయడం సజ్జలకు, జగన్ రెడ్డికే బాగా తెలుసు.
- కోడికత్తితో భుజంపై గీయించుకొని, అమాయక దళిత యువకుడిని జైల్లో పెట్టిన నీతిమాలిన చరిత్ర ఎవరిదో మర్చిపోయావా సజ్జలా?
- సొంత బాబాయ్ ని గొడ్డలిపోట్లకు బలిచేసి, గుండెపోటని నమ్మించేంత నేర్పరితనం చంద్రబాబుకి లేదుగా
- మీడియాతో ఒకలా.. కోర్టుల్లో ఇంకోలా.. జనంలో మరోలా మాట్లాడటం సజ్జల, జగన్ రెడ్డికి అవినీతితో అబ్బిన విద్య

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోగ్యంపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వెకిలిగా మాట్లాడటాన్ని సభ్యసమాజం మొత్తం అసహ్యించుకుంటోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు తప్పుబట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్యంపై యావత్ తెలుగుజాతి తీవ్రంగా ఆందోళన చెందుతోందని, తమకు అండగా నిలిచే ప్రజానాయకుడు వీలైనంత త్వరగా జైలునుంచి విడుదల కావాలని కాంక్షిస్తూ దేవాలయాలు, మసీదులు, చర్చిలలో పూజలు,నమాజ్‌లు,ప్రార్థనలు చేస్తున్నారని, సజ్జల బయటకనిపిస్తే ప్రజలు ఆయన ముఖాన ఉమ్మడానికి సిద్ధంగాఉన్నారని బొండా ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడి లాంటి నాయకుడు రాష్ట్రానికి, ప్రజలకు కావాలి గానీ, సొంత బాబాయ్‌ను గొడ్డలిపోటుకి బలిచేసి, గుండెపోటుగా నమ్మించిన దుర్మార్గాలు కాదని స్పష్టం చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డి జైలు లోపలి పరిణామాలపై విలే కరులతో ఎలా మాట్లాడాడు? జైళ్లశాఖ డీఐజీ కంటే ముందు మీడియాతో మాట్లాడిన సజ్జల, మాజీ ముఖ్యమంత్రి బరువు గురించి ఎలా చెప్పాడు?సజ్జల అహంకారంతో అధికార మదంతో కాకుండా, ఒళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడాలి. జైల్లోని విషయాలు ఆయనకు అక్కడి అధికారుల కంటే ముందే తెలియడం అనేది.. వ్యవస్థలను ఏస్థాయిలో సజ్జల, జగన్ రెడ్డి తమకు అను కూలంగా వాడుకుంటున్నారో చెప్పడానికి నిదర్శనం. రాజమహేంద్రవరం జైల్లో ఉన్న 2039ఖైదీల్లో చంద్రబాబు కూడా ఒకరని సజ్జల,జైళ్లశాఖ డీఐజీ చెప్పడంవారి కుసంస్కారానికి నిదర్శనం. చంద్రబాబు కేవలం జ్యుడీషియల్ రిమాండ్‌లో మాత్రమే ఉన్నారని ఆయన దోషి కాదని జైళ్లశాఖ డీఐజీకి తెలియదా అని బొండా ఆగ్రహం వ్యక్తం చేశారు.

### చంద్రబాబు స్థాయి తెలియకుండా నోరు పారేసుకోవద్దు..

రిమాండ్ లో ఉండే వ్యక్తుల్ని సాధారణ ఖైదీల్లా ట్రీట్ చేయడానికి వీల్లేదని జైళ్ల శాఖ నిబంధనలు చెబుతున్నాయి. జైల్ మాన్యువల్ లోని నిబంధన 1037, 385, 386 నిబంధనల ప్రకారం తాత్కాలిక, జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉండే వ్యక్తులకు జైలు అధికారులు కొన్ని సదుపాయాలు కల్పించాలి. అలా ఉండేవారి ఆరోగ్య పరిస్థితి సరిగా లేకుంటే వారికి వైద్యసదుపాయాలు కూడా అందుబాటులో ఉంచాలి. జైల్ మాన్యువల్ మొత్తం ప్రభుత్వమే అమలుచేయాలి. ఈ విషయాలు తెలియకుండానే జైళ్లశాఖ డీఐజీ ఆ వృత్తిలోకి వచ్చాడా? మాన్యువల్ తెలుసుకోకుండా సజ్జల నోటికొచ్చినట్టు,జైలు ఏమైనా చంద్రబాబు అత్తారిల్లా అని సిగ్గు, శరం లేకుండా మాట్లాడుతున్నాడు. జైలు చంద్రబాబుకి అత్తారిల్లుకాదు గానీ.. ఏ జైలైనా జగన్ రెడ్డికి మాత్రం అమ్మగారిల్లేననే వాస్తవాన్ని సజ్జల గ్రహించాలి. కుటుంసభ్యుల్ని కూడా పొట్టన పెట్టుకునే సంస్కృతి, తల్లిని..చెల్లిని అవసరానికి వాడుకొని వదిలేసే నైజం జగన్‌రెడ్డికి, సజ్జలకు మాత్ర మే సొంతం. సొంత బాబా యేను జగన్‌రెడ్డి చంపిస్తే, అతన్ని వెనుకేసుకొచ్చి నప్పుడు సజ్జల ఎలాంటివాడో అర్థమైంది. కోడికత్తితో భుజంపై గీయించుకొని, చేయ ని నేరానికి అమాయకుడైన దళిత యువ కుడిని జైల్లో పెట్టిన నీతిమాలిన చరిత్ర ఎవరిదో మర్చిపోయావా సజ్జలా అని బొండా దుయ్యబట్టారు.

### జైలు అధికారులు తగిన మూల్యం చెల్లించుకుంటారు

మోస్ట్ హై ప్రొఫైల్ ఉన్న వీవీఐపీ అయిన చంద్రబాబు నాయుడి హెల్త్ బులెటిన్ ఎవరు పడితేవారు విడుదల చేయడం ఏమిటి? జైలు సిబ్బందికి ఆ అధికారం ఎక్కడిది? తాడేపల్లిలో కూర్చొని మాట్లాడే సజ్జల లాంటి నీచులకు



చంద్రబాబు స్థాయి తెలియదుసరే...జైలు అధికారులకు కూడా తెలియదా? జగన్‌రెడ్డి అండతో చంద్రబా బుని ఇబ్బందిపెట్టే జైలు అధికారులు కచ్చి తంగా తగిన మూల్యం చెల్లించుకుంటారు. జైలుని క్రీడామైదానంగా మార్చుకొని రాజభోగాలుఅనుభవించిన జగన్‌రెడ్డి..ఏ తప్పూ చేయకుండానే జైల్లో ఉన్న చంద్రబాబు ఒక్కటేనని అనుకోవడం సజ్జలఅహంకారానికి నిదర్శనమని బొండా విమర్శించారు.

### కోర్టుల్లో ఒకలా.. జనంలో మరోలా మాట్లాడటం సజ్జల, జగన్ రెడ్డికి అవినీతితో అబ్బిన విద్య

రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంపై డ్రోన్ ఎగిరిన విషయాన్ని అషామాషీగా తీసుకుంటారా? డ్రోన్ ఘటనపై స్థానిక ఎస్పీకి ఫిర్యాదు చేశామని జైళ్లశాఖ డీఐజీ రవి కిరణ్ చెప్పడం దేనికి నిదర్శనం. డ్రోన్ ఎగరేసినవారు ఎవరో ఇంతవరకు ప్రభుత్వం ఎందుకు కనిపెట్టలేకపోయింది? తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన డ్రోన్ అని దానిపై విచారణ జరపడం మానేశారా? కిలారు రాజేశ్ విదేశాలకు పారిపోయాడని సజ్జల నోటి కొచ్చినట్టు ఎలా వాగుతాడు? ప్రభుత్వ న్యాయవాది హైకోర్టులో కిలారు రాజేశ్ గురించి ఏం చెప్పాడు? మీడియాతో ఒకలా.. కోర్టుల్లో మరోలా .. జనంలో ఇంకోలా మాట్లాడటం సజ్జలకు, ముఖ్యమంత్రికి అవినీతితో అబ్బిన విద్య. చంద్రబాబుకి పంపే ఇంటి భోజనం నేరుగా ఆయన వద్దకు వెళ్లదు. జైలు అధికారులు మొత్తం పరిశీలించాకే భోజనం లోపలికి పంపిస్తారు. భోజనంపై కూడా బుద్ధిలేకుండా సజ్జల మాట్లాడుతున్నాడంటే ఏమనాలి? చంద్రబాబుని జైల్లో బాగానే చూసుకుంటే ఆయన బరువు ఎందుకు తగ్గారో సజ్జల చెప్పాలి. బయట ఉన్నప్పుడు చంద్రబాబు రోజూ బరువు చెక్ చేసుకునేవారు. ఆయన జైలుకెళ్లే రోజు ఎంత బరువున్నారో జైలు రికార్డుల్లో ఉంటుంది. దాన్నికూడా మారిస్తేనే జైలు అధికారులు ఇప్పుడు చంద్రబాబు 66 కిలోలు ఉన్నారంటున్నాడు. కానీ చంద్రబాబు వాస్తవంగా 72 కిలోల బరువుంటారు. లోఫర్..లఫూట్ ఐడియాలు సజ్జలకు, జగన్ రెడ్డికే వస్తాయి. టీడీపీ నేతలమైనా మాకు, మా నాయకుడికి అలాంటి ఆలోచనలు ఉంటే ఈ ప్రభుత్వమే ఉండేది కాదు. చంద్రబాబుని కలిసిన ఆయన భార్య, కోడలు ఆయన ఆరోగ్యం బాగోలేదంటుంటే, తాడేపల్లిలోని లఫూట్లు, తబలా బ్యాచ్ బాగున్నాడని ఎలా చెబుతారు? చంద్రబాబుని పరీక్షించిన ప్రభుత్వ వైద్యులు ఆయన కు స్టెరాయిడ్స్ ఎలా రిఫర్ చేస్తారు? వారికి అలా చేయమని చెప్పింది ఎవరని బొండా ఆగ్రహం వ్యక్తం చేశారు.

### చంద్రబాబు ఆరోగ్యపరిస్థితిపై తక్షణమే గవర్నర్ జోక్యం చేసుకోవాలి

ప్రభుత్వ కక్షసాధింపులకు తోడు.. జైలు అధికారులు చంద్రబాబుకి కనీస సౌకర్యాలు కూడా కల్పించనందునే ఆయన ఆరోగ్యం ప్రమాదకరంగా మారింది. 73 ఏళ్లున్న వ్యక్తి, కేవలం నెల రోజుల్లోనే 5 కిలోల బరువు తగ్గడం చాలా ప్రమాదమని వైద్యనిపుణులు చెబుతున్నారు. చంద్రబాబు చుట్టూ అపరిశుభ్ర వాతావరణం కల్పించి, ప్రభుత్వమే కావాలని ఆయన్ని ఇబ్బందులకు గురి చేస్తోంది. ప్రభుత్వం తక్షణమే చంద్రబాబు వ్యక్తిగత వైద్యుల్ని జైల్లోకి అనుమతించి, వారితో ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించాలి.

అలానే చంద్రబాబుని వెంటనే కేంద్రప్రభుత్వ వైద్యసంస్థకు తరలించి మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలి. వైద్యసేవలు పొందడం చంద్రబాబు హక్కని జైలు నిబంధనలే చెబుతున్నాయి. క్షీణించిన చంద్రబాబు ఆరోగ్యంపై వెంటనే రాష్ట్ర గవర్నర్ స్పందించాలి. మాకు, రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ఆరోగ్యంగా ఉండటం, క్షేమంగా బయటకు రావడమే ముఖ్యం. ఈ ప్రభుత్వం చంద్రబాబు విషయంలో ఎంత మూర్ఖంగా వ్యవహరిస్తే, అంతగా నష్టపోతుంది. చంద్రబాబుకి చిన్న అపకారం జరిగినా జగన్ రెడ్డే బాధ్యుడని బొండా ఉమా స్పష్టంచేశారు.










## ఏపీ హేట్స్ జగన్!.. ఎందుకు?

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాజారెడ్డి పేరున మార్చినందుకు!

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు వెయ్యి సంవత్సరాలపాటు దాడులు, దోపిడీలకు గురై పరదేశీయుల పాలనలో తన ఉజ్వల వారసత్వాన్ని కోల్పోయి కునారిల్లుతున్న స్థితిలో స్వతంత్ర భారతంలో నవ సమాజ నిర్మాణం కోసం సమత, సమానత్వాల ప్రాతిపదికన ఒక గట్టి నూతన ప్రయత్నానికి నైతిక, తాత్విక పునాదులు సూచించింది మన రాజ్యాంగం.

డాక్టర్ అంబేద్కర్ అధ్వర్యంలో పొందుపరచబడిన మన రాజ్యాంగ పీఠికలో భారతావనిని ప్రజాస్వామ్య, సామ్యవాద, మతాతీత దేశంగా పేర్కొన్నారు. దీర్ఘకాలం వివక్ష, అంటరానితనం, అసమానతలు, దోపిడీ పునాదులపైన ఏర్పడ్డ సామాజిక, అర్థిక, రాజకీయ వ్యవస్థల స్థానంలో ఆధునిక సమసమాజ సౌధం నిర్మాణానికి రాజ్యాంగం పౌరులందరికి కొన్ని ప్రాథమిక హక్కులు, పరిపాలనా సూత్రాలను పేర్కొంది.

అధికార వికేంద్రీకరణకు విరుగుడుగా శాసన, న్యాయ, పాలనా వ్యవస్థలకు నిర్దిష్ట కర్మక్షేత్రాలను నిర్వచించి వాటికి స్వయం ప్రతిపత్తి కల్పించింది. కాలక్రమేణ ఈ మూడు మూల స్తంభాలతోపాటు పత్రికలు, మీడియా ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా అవతరించాయి. పాలనలో పారదర్శకత,జవాబుదారీతనం కోసం అధికార యంత్రాంగంపై నియంత్రణను చట్ట సభలకు ఇవ్వటం జరిగింది. ప్రజలఅభీష్టం మేరకు ఏర్పడే శాసనసభలు తమ ఇష్టం వచ్చినట్లు చట్టాలను చేయటాన్ని నియంత్రించేందుకు వాటిని రాజ్యాంగ స్ఫూర్తి కోణంలో పరిశీలించే హక్కు ఉన్నత న్యాయస్థానాలకు ఇవ్వబడింది. ఈవిధంగా ప్రజాస్వామ్య వ్యవస్థ సరైన బాటలో నడిచేందుకు రాజ్యాంగం కట్టుదిట్టమైన నియమాల రూపంలో పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. అందుకనే డాక్టర్ అంబేద్కర్‌కు అనంత ఖ్యాతి లభించింది.

### జగన్ రెడ్డి అనుసరిస్తున్న రాజారెడ్డి రాజ్యాంగం

జగన్‌రెడ్డి 2019లో ఒక్క ఛాన్స్ అంటూ ప్రాధేయపడి అధికారంలోకి వచ్చిన వెంటనే సర్వామోదమైన అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి దోపిడి, హత్యలు,అత్యాచారాలు, విధ్వంసానికి ప్రతీకగా నిలిచిన తన తాత రాజారెడ్డి విలువల అధారంగా పాలన కొనసాగిస్తున్నారు. పెత్తందారీ మానసికతతో నవ్యాంధ్రను పాలిస్తూ రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మార్చి అధోగతిపాలు చేశారు. పేదలను కూడా దోపిడీ సాధకాలుగా మార్చుకున్నారు. బడుగు, బలహీన,అల్పసంఖ్యాక వర్గాల పట్ల పెత్తందారీ మానసికతకు మూలస్తంభమైన విద్వేషంతో అనునిత్యం వ్యవహరిస్తున్నారు. డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన 'పౌరులందరూ సమానమే' అన్న సూత్రానికి పూర్తి విరుద్ధంగా ప్రతి అడుగు వేస్తున్నారు. రాష్ట్ర సహజ వనరులు, సంపద ప్రజలందరికి చెందవలసి ఉండగా వాటన్నింటిని పూర్తిగా తమ సొంతం చేసుకుంటున్నారు. రాష్ట్రంలో అమలౌతున్న రాజారెడ్డి రాజ్యాంగం రూపు రేఖలను స్థూలంగా పరిశీలిద్దాం.

### అంబేద్కర్ రాజ్యాంగ పీఠిక ఉల్లంఘన

1.భారతదేశం ప్రజాస్వామిక దేశమని రాజ్యంగం చెబితే.. కానేకాదు అంటూ జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. ప్రజాస్వామ్య విలువలను, ఎన్నికల ప్రక్రియను రాజకీయ విలువలను ప్రహసనంగా మార్చారు. శాసన సభ, శాసన మండలిలను నిర్వీర్యంచేసి తాను చెప్పిందే శాసనమన్నట్లుగా వ్యవహరిస్తునారు. అత్యంత పవిత్రమైన ఓటు హక్కును చులకన చేసి ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారు. ఓటర్లకు భారీగా డబ్బులిచ్చి ఎన్నికలు గెలవటమే ప్రజాస్వామ్య మూలసిద్ధాంతమన్నట్లుగా నడుస్తున్నారు. రాష్ట్రంలో జరిగిన స్థానికసంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షాల అభ్యర్థులు నామినేషన్లు కూడా వేయకుండా దౌర్జన్యాలు చేసి అధికారాన్ని పొందే కుట్రలు చేశారు. ఇదేనా డాక్టర్ అంబేద్కర్ ఆశించింది?

2. సామ్యవాద(సోషలిస్టు) ఆర్థిక వ్యవస్థను మన రాజ్యాంగం ప్రతిపాదిస్తే సహజ వనరులు, సంపద సమస్తం తన, తన బినామీల సొంతం చేసుకుని వాటిపై ప్రజలకు ఎటువంటి హక్కు లేకుండా జగన్‌రెడ్డి దోపిడీ చేయటం వాస్తవం కాదా? ఈ దోపిడీ మానసికతతో ప్రజలు తీవ్రంగా నష్టపోయి, ఆర్థికంగా కుదేలవుతున్నారు. ఇదేనా డాక్టర్ అంబేద్కర్ ఆశించింది?

3. మతాతీత భారతాన్ని రాజ్యాంగం ఆశిస్తే జగన్ రెడ్డి ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడు.గత నాలుగున్నరేళ్లుగా హిందూ దేవాలయాలు, వాటి ఆస్తులు, ఆదాయాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా దాడులు, దోపిడీలు జరుగుతున్నాయి. పవిత్రమైన తిరుమల కొండపై అన్యమత ప్రచారం జరగటంపట్ల తీవ్ర అందోళనలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల లబ్ధి కోసం ఒక మతానికి, మత మార్పిడులకు ఊతమిస్తున్నారన్న అందోళన సర్వత్రా నెలకొంది. ఇదేనా డాక్టర్ అంబేద్కర్ ఆశించింది?

### ఆదేశిక సూత్రాల ఉల్లంఘన

4. ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరిగేలా పాలన సాగించాలని రాజ్యాంగంలోని అదేశిక సూత్రాలు(డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్) ప్రతి పాదిస్తే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నడక అందుకు పూర్తి విరుద్ధంగా ఉంది. డొల్ల సంక్షేమం,సహజ వనరుల దోపిడి, కుట్ర రాజకీయాలతో ఆయన అన్నివర్గాల ప్రజలను వంచనకు గురి చేస్తూ, అశాంతి సృష్టించడం జగద్విదితం. సహజ వనరుల నిర్వహణను అందరికీ ప్రయోజనంకలిగేలా వినియోగించవలసి ఉండగా వీట న్నింటిని అస్మదీయుల ఆధీనంలో పూర్తిగాదోపిడి చేస్తూ విస్తృత ప్రజా ప్రయోజనాలకు జగన్‌రెడ్డి విఘాతం కల్పించటం వాస్తవం. ఇదేనా డాక్టర్ అంబేద్కర్ ఆశించింది.

### ప్రాథమిక హక్కుల ఉల్లంఘన

నాటి భారతం అసమానతలతో తల్లడిల్లిన నేపథ్యంలో నవభారతంలో సమసమాజ స్థాపన కోసం రాజ్యాంగం ప్రజలందరికీ కొన్ని ప్రాథమిక హక్కులు కల్పించగా జగన్‌రెడ్డి పాలనలో నిర్భీతిగా వాటి ఉల్లంఘన జరుగుతోంది. ఎలా అంటే..

5. రాజ్యాంగ అధికరణం 14 పౌరులందరికి 'సమానత్వ హక్కు' మరియు 'చట్టాల ద్వారా సమాన రక్షణ' ప్రసాదించగా అది వీలు కాదంటూ జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నాడు. తనవారికో న్యాయం, ఎదుటివారికో న్యాయం అనేది నానుడిగా మారింది. వ్యవస్థలన్నింటిని ఎదుటివారిని వేధించటానికి ఉపయోగించటం, అక్రమ కేసులు, అక్రమ అరెస్టులు, నిర్బంధాలు నిత్య కృత్యమయ్యాయి. ఇదేనా డాక్టర్ అంబేద్కర్ ఆశించింది?

6. అధికరణం 19కింద రాజ్యాంగం ప్రతి పౌరుడికి 'భావప్రకటనా స్వేచ్ఛ' కల్పించింది.దీంతోపాటు శాంతి యుతంగా సమావేశాలు నిర్వహించుకోవటం, ఇష్టమొచ్చిన వృత్తి, వ్యాపారం చేసే హక్కును కూడా ప్రసాదించింది. ఈ హక్కులు రాజారెడ్డి రాజ్యాంగం కింద ఆమోదయోగ్యం కాదు. అందుకనే తనను, తన ప్రభుత్వ నిర్వాకాలను ప్రశ్నించినవారిని ఏదోవిధంగా అరెస్టు చేసి నిర్బంధించటం ఆనవాయితీ అయిపోయింది. చంద్రబాబు, లోకేశ్ మరియు ఇతర ప్రతిపక్ష నాయకుల సభలు, సమావేశాలు, యాత్రలను అడ్డుకోవటం, చీకటి జీవో నంబర్-1 విడుదల ఈ వైఖరికి నిదర్శనం. ఇతరులపై దుష్ప్రచారానికి సోషల్ మీడియాను యదేచ్ఛగా వాడుకుంటూ.. అదే మాధ్యమాల్లో తమను, తమ ప్రభుత్వాన్ని విమర్శించటంపై వెనువెంటనే కేసులు పెట్టటం, పోలీసులు వాలిపోయి అక్రమంగా అరెస్టు చేయటం రాష్ట్ర ప్రజలను తీవ్ర అందోళనకు గురిచేస్తోంది.

తమ ప్రభుత్వ అవినీతి, అరాచకాలు, అక్రమాలు, దోపిడిని ఎత్తిచూపుతున్నందునే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా జైలుపాలు చేయటం ఈ కోవలోకే వస్తుంది. ఇదేనా డాక్టర్ అంబేద్కర్ ఆశించింది?

7. రాజ్యాంగ అధికరణ 21 మేరకు ప్రతి పౌరునికి జీవన హక్కు కలిగింది. చట్టాల్లో పొందుపరచిన విధానాల మేరకు తప్ప అట్టి జీవన హక్కును హరించే అధికారం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఏమాత్రం లేదు. అయితే వాస్తవంలో దీనికి పూర్తి విరుద్ధంగా జరగటం ప్రజలు గమనిస్తున్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఎందరో తెదేపా కార్యకర్తలు నిర్దాక్షిణ్యంగా హత్య చేయబడ్డారు. భారీ సంఖ్యలో దళిత, గిరిజన, అల్ప సంఖ్యాక, వెనుకబడిన తరగతుల వారుకూడా కక్ష పూరిత దాడులకు బలయ్యారు. ఇదేనా డాక్టర్ అంబేద్కర్ ఆశించింది?

### వ్యవస్థల విధ్వంసం

8. శాసన, న్యాయ, పాలనా వ్యవస్థలతో జగన్‌రెడ్డి చెలగాటమాడుతూ,వాటి గౌరవానికి భంగం కలిగిస్తున్నారు.తన ఆదేశాలకు అనుగుణంగా వ్యవస్థలన్నీ నడుచుకోవాలని ఆయన అభిలాష. ప్రతికూల తీర్పులిచ్చిన న్యాయమూర్తులపై మీడియాలో దాడులు, చట్ట సభల్లో ప్రతిపక్షాల గొంతు నొక్కటం, పోలీసు మరియు పాలనా యంత్రాంగాలను తన ప్రయోజనాలకు అనుగుణంగా దుర్వినియోగం చేస్తూ వ్యవస్థలన్నింటిని విధ్వంసం చేశారు. ఇదేనా డాక్టర్ అంబేద్కర్ ఆశించింది?

ఈ విధంగా మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన పవిత్ర రాజ్యాంగానికి తిలోదకాలిచ్చి.. తన తాత రాజారెడ్డి వేసిన బాటలో నడుస్తూ అన్ని వర్గాల ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, హక్కులను నిత్యం కబళిస్తూ వారి గౌరవప్రదమైన జీవన హక్కును కాలరాస్తున్నందునే.. ఉయ్ హేట్ జగన్ అంటున్నారు నవ్యాంధ్ర ప్రజలు.

---

## శిశుపాలుడువి వంద తప్పులు..

# జగన్‌వి వెయ్యి తప్పులు

### చంద్రబాబు ఆరోగ్యంపై సజ్జలవి నీచమైన మాటలు: సోమిరెడ్డి



నెల్లూరు : శిశుపాలుడు వంద తప్పులు చేస్తే..సీఎం జగన్ వెయ్యి తప్పులు చేశారని, చంద్రబాబు అరోగ్యంపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి అమర్నాథ్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫైర్ అయ్యారు. చంద్రబాబుకు అందించే అన్నంలో లోకేష్ ఏమైనా కలిపారేమో.. చంద్రబాబు పోయే వ్యక్తి కాదు కదా అని సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడటం అత్యంత హేయం అన్నారు. నెల్లూరులో శనివారం సోమిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మాజీ సీఎం గురించి ఎలా మాట్లాడాలో వైసీపీ నేతలకు తెలీదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలాగా చిన్నాన్నను గొడ్డలితో లేపేసి బయట ఉండాలా. వివేకా హత్య కేసులో జైలుకు వెళ్లకుండా బయట ఉన్నారు. మీ ఫ్యాక్షన్ చరిత్ర ఏంటో, ఎంత మంది ప్రాణాలు తీసి ఎన్ని కుటుంబాలను అనాథలు చేశారో అందరికీ తెలుసు. మీ రక్త చరిత్ర మా పార్టీకి, మా నాయకుడికి లేదు. జగన్ కు సానుభూతి కోసం ఆయన అభిమాని శ్రీనివాసరావు అనే వ్యక్తి విశాఖ విమానాశ్రయంలో భుజంపై గుచ్చితే ఒక్క చుక్క రక్తం మాత్రమే వచ్చింది. దాని మీద రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేదు..ఎన్‌ఐఏతో విచారణ చేయించాలని అడిగారు. ఇప్పుడు ఆ ఎన్ఐఏ విచారణ కూడా వద్దంటూ..శ్రీనివాసును నాలుగున్నరేళ్లుగా జైల్లో ఉంచారు. మీరు మాత్రం బయట తిరుగుతున్నారు. ప్రజల్ని దోచుకుంటున్నారు. నాసిరకం మద్యంతో ప్రజల్ని చంపుతున్నారు. మీకసలు సంస్కారం ఉందా.? 73 ఏళ్లు ఉన్న చంద్రబాబుపై అక్రమ కేసులతో జైల్లో పెట్టి సంతోషిస్తున్నారా.. మీ తప్పులు ఆ భగవంతుడు క్షమించరని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు.

---

## మద్యం కంపెనీల యజమానుల పేర్లను బయట పెట్టగలరా

# జగన్‌కు పురందేశ్వరి సవాల్



విజయవాడ: ఏపీలో మద్యం కంపెనీల యజమానులంతా వైసీపీ వాళ్లేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. రాష్ట్రంలో మద్యం తయారు చేస్తున్న కంపెనీల యజమానుల పేర్లను బయటపెట్టగలరా అని సవాల్ విసిరారు. వారి పేర్లను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ధైర్యం ఉంటే పేర్లన్నీ బయటపెట్టాలన్నారు. ఎవరైనా మద్యం తయారు చేసినా, అమ్మినా ఏడేళ్ల జైలు శిక్ష విధించాలని గతంలో సీఎం జగన్ చెప్పారని గుర్తు చేశారు. మాట మార్చి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. మద్యం డబ్బులను తాడేపల్లికి తరలించేందుకే డిజిటల్ పేమెంట్లను స్వీకరించడం లేదని దుయ్యబట్టారు. నాసిరకం మద్యం కారణంగా చనిపోయినవారి వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. విజయవాడలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

అమిత్ షా, నారా లోకేశ్ ల భేటీపై ఆమె స్పందిస్తూ... లోకేశ్ ను అమిత్ షా పిలిచారా? లేదా లోకేశ్ అడిగారా? అనేది అప్రస్తుతమని చెప్పారు. ఇద్దరి భేటీ జరిగిందని.. చంద్రబాబుపై ఏయే కేసులు పెట్టారు? ఏయే బెంచ్ ల మీదకు కేసులు వెళ్లాయి? అనే విషయాలను అమిత్ షా అడిగి తెలుసుకున్నారని చెప్పారు. సమావేశానికి రావాలని కిషన్ రెడ్డి తనను పిలిచారని, దాని గురించి ఆయనను అడగండని అన్నారు.

---

## లోకేష్, ఎంపీల లేఖలను కేంద్ర హోంశాఖకు పంపిన రాష్ట్రపతి



న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ సీఎం, ప్రతిపక్ష నేత ఎన్.చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారని, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతికి లోకేష్, టిడిపి ఎంపీ లు రాసిన లేఖను పరిశీలించమని కేంద్ర హోంశాఖకు పంపినట్లు రాష్ట్ర పతి సచివాలయం తెలిపింది. ఈ సమా చారాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు తెలియజేస్తూ రాష్ట్రపతి భవన్ కు చెందిన రాష్ట్రపతి సచివాలయం ఉపకార్యదర్శి రూబీనా చౌహన్ లేఖ రాశారు. చంద్ర బాబును స్కిల్ ప్రాజెక్టుకు సంబంధించి తప్పుడు కేసు బనాయించి అక్రమంగా అరెస్ట్ చేశారని, ఈ అంశంపై జోక్యం చేసుకొని తగు చర్యలకు ఆదేశించాలని నారా లోకేష్ నేతృత్వంలో టిడిపి ఎంపీలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కలిసి కోరిన సంగతి తెలిసిందే.

## చంద్రబాబుకు మద్దతుగా..

# లెట్స్ మెట్రో ఫర్ సీబీఎన్!

- భారీగా తరలివచ్చిన అభిమానులు
- ఎక్కడికక్కడ అడ్డుకున్న పోలీసులు, నిరసనకారులపై లాఠీఛార్జ్
- పలు మెట్రో స్టేషన్ల మూసివేత





హైదరాబాద్: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం తలపెట్టిన 'లెట్స్ మెట్రో ఫర్ సీబీఎన్' కార్యక్రమానికి బాబు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మియాపూర్ నుంచి ఎల్‌బీనగర్ వరకూ మెట్రోలో నల్ల టీషర్టులు ధరించి ప్రయాణిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపేందుకు చంద్రబాబు అభిమానులు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నిరసన కార్యక్రమం నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎక్కడికక్కడ అడ్డుకునేందుకు ప్రయత్నించారు. కొన్ని చోట్ల లాఠీచార్జి చేసి చంద్రబాబు అభిమానులను చెదరగొట్టారు. మెట్రో స్టేషన్ల ప్రవేశ ద్వారాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. నల్లచొక్కాలు ధరించిన వారిని లోపలకు అనుమతించ లేదు. చంద్రబాబు అభిమానులు భారీగా తరలిరావడంతో మియాపూర్ మెట్రో స్టేషన్‌ను సిబ్బంది కొద్దిసేపు తాత్కాలికంగా మూసేశారు. అనంతరం, ప్రయాణికులను అనుమతించారు. మరోవైపు, ఎల్బీనగర్ మెట్రోస్టేషన్ వద్ద నల్ల టీషర్టు వేసుకుని వచ్చిన కొందరు యువకులను అడ్డుకోవడంతో వారు పక్కనే ఉన్న డీ మార్టులోకి వెళ్లి ఇతర రంగు టీషర్టులు కొనుగోలు చేసి వచ్చారు.

చిన్న పిలుపుతో వస్తున్న స్పందన చంద్రబాబుకు ప్రజల్లో ఉన్న మద్దతుకు నిదర్శనంగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో సైతం పెద్దగా ప్రచారం కాని లెట్స్ మెట్రో ఫర్ సీబీఎన్ కార్యక్రమానికి వేలాది మంది బ్లాక్ షర్టులతో రావడం సంచలనంగా మారింది. కేవలం టిక్కెట్ కొనుక్కుని నల్ల చొక్కాలతో మెట్రోలో ప్రయాణిస్తూ చంద్రబాబుకు నిరసన తెలపాలనుకున్నారు. కానీ పోలీసులు చేసిన అతి కారణంగా అది ఇంతింతై అన్నట్లుగా పెరిగిపోయింది. హైదరాబాద్ లోని మెట్రో స్టేషన్ల నిండా నల్ల చొక్కాలతో యువత కనిపించారు. వారి మానాన వారు నిరసన తెలియచేయనివ్వకుండా ప్రభుత్వం పోలీసుల్ని పురమాయించింది. దీంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మెట్రో స్టేషన్లు మూసి వేసి.. మెట్రో రైళ్లను మధ్యలో ఆపేసి.. నల్ల చొక్కాలు ఉన్న వాళ్లందర్నీ పోలీసులు చొక్కాలు పట్టి లాగి దింపేశారు. అయితే ప్రతి స్టేషన్ లోనూ వెల్లువలా జనం తరలి వచ్చారు. వీరిలో యువతతో పాటు పెద్ద వాళ్లు కూడా ఉన్నారు.







వీరి స్పందన చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఎల్బీనగర్ నుంచి మియాపూరు మెట్రోలో తిరిగి వెళ్లేందుకు ఐటీ ఉద్యోగుల యత్నించగా టికెట్ ఇవ్వకుండా పోలీసులు, మెట్రో సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. బస్సుల్లో వెళ్లాలంటూ ఐటీ ఉద్యోగులకు పోలీసుల సూచించారు. మెట్రోలోనే వెళ్తామంటూ ఎల్బీనగర్ వద్ద ఐటీ ఉద్యోగుల నిరసనకు దిగారు. రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగారు. నిరసనకారులను పోలీసులు అడ్డుకునే క్రమంలో తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది.

చంద్రబాబు అభిమానులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేశారు. ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ అధికారులు మూసివేశారు. అమీర్‌పేట్ మెట్రో స్టేషన్ మెట్ల దారిని సెక్యూరిటీ సిబ్బంది మూసేశారు. జేఎన్టీయూ మెట్రో స్టేషన్‌లో ప్రయాణికులకు అధికారులు టికెట్లు ఇవ్వలేదు. మెట్రో రైళ్లు ఎక్కకుండా అడ్డుకోవడంతో.. నల్ల చొక్కాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. కనీసం రెండు కిలోమీటర్ల మేరు ఈ ర్యాలీ సాగింది. చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా, న్యాయం కోసం చేస్తున్న పోరాటంలో హైదరాబాద్ లోని ఐటీ ప్రొఫెషనల్స్ ఏ మాత్రం వెనక్కితగ్గడం లేదు. సందర్భం వచ్చినప్పుడల్లా.. తమ సంఘీభావం తెలియచేస్తూనే ఉన్నారు.

---

# చెలరేగిన రోహిత్

## పాకిస్తాన్‌పై భారత్ ఘనవిజయం

అహ్మదాబాద్: వన్డే వరల్డ్ కప్ క్రికెట్ 2023 పోటీల్లో తన చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం సాధించింది. వరల్డ్ కప్ పోటీల్లో పాకిస్తాన్‌పై అధిపత్యాన్ని కొనసాగిస్తూ 8వ సారి కూడా విజయాన్ని సాధించింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వీరవిహారం చేయడంతో ఏడు వికెట్ల తేడాతో 30.3 ఓవర్లలోనే 192 పరుగుల విజయలక్ష్యాన్ని భారత్ ఛేదించింది. రోహిత్ శర్మ 86 పరుగులు చేయగా శ్రేయస్ అయ్యర్ 53 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. టాస్ గెలిచి భారత్ ఫీల్డింగ్ ఎంచుకోగా బౌలర్లు సమిష్టిగా రాణించడంతో 191 పరుగులకే ఆలౌట్ అయ్యింది. పాక్ జట్టులో బాబర్ అజామ్ అర్థ శతకం సాధించగా 49 పరుగులతో మహ్మద్ రిజ్వాన్, 36 పరుగులతో ఇమామ్ ఉల్ హక్ రాణించారు. అబ్దుల్లా షఫిక్ 20 పరుగులు చేశాడు. మిగిలిన వారిలో సాద్ షకీల్, ఇఫ్తికార్ అహ్మద్, షాదాబ్ ఖాన్ ఘోరంగా విఫలమయ్యారు.



ఒకనొక దశలో 29.3 ఓవర్లలో రెండు వికెట్లకు 154 పరుగులతో పటిష్టంగా కనిపించిన పాక్ ఆ తర్వాత 42.5 ఓవర్లలో 191 పరుగులకే కుప్పకూలింది. కేవలం 37 పరుగుల తేడాతో 8 వికెట్లను కోల్పోయింది. భారత్ బౌలర్లలో బుమ్రా,సిరాజ్,కులదీప్, హార్థిక్, జడేజా తలా రెండు వికెట్లు తీశారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత్ దూకుడగా ఇన్నింగ్స్ ప్రారంభించింది. రన్‌రేట్‌ను పరిగెత్తించే క్రమంలో శుభ్‌మన్‌గిల్ 11 బంతుల్లో నాలుగు ఫోర్లతో 16 పరుగులు చేసి వెనుదిగాడు. ఆ తర్వాత వచ్చిన విరాట్ కోహ్లీ కూడా 16 పరుగులకే వెనుదిగారు. అయితే రోహిత్ శర్మ క్రీజ్‌లోకి వచ్చినప్పటి నుండి చెలరేగిపోయాడు. రోహిత్‌కు శ్రేయస్ అయ్యర్ తోడై స్కోర్ బోర్డును పరుగులెత్తించారు. రోహిత్ శర్మ 63 బంతుల్లోనే ఆరు ఫోర్లు, ఆరు సిక్సలు కొట్టి 86 పరుగులు చేసి అవుటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్‌తో కలిసి లక్ష్యాన్ని సాధించారు. అయ్యర్ 62 బంతుల్లో మూడు ఫోర్లు, 2 సిక్సలతో 53 పరుగులతో, కేఎల్ రాహుల్ 29 బంతుల్లో రెండు ఫోర్లతో 19 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.

---

### దళితులంటే జగన్‌రెడ్డికి

# ఎందుకంత చులకన?

- దళితుడిని చంపిన ఎమ్మెల్సీ అనంతబాబును సీఎం జగన్ ఎందుకు భుజాలపై మోస్తున్నారని నిలదీసిన ఆనంద్‌బాబు, జవహర్
- జగన్ తీరుకు నిరసనగా కాకినాడలో టీడీపీ ఆధ్వర్యంలో రేపు అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడి

అమరావతి: దళితుల పట్ల ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారని టీడీపీ నేతలు, మాజీ మంత్రులు నక్కా ఆనంద్‌బాబు, కేఎస్ జవహర్ విమర్శించారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కు బెయిల్ ఇప్పించి పార్టీ సభలు, సమా వేశాల్లో జగన్ తన పక్కనే తిప్పుకుంటు న్నారని శనివారం ఒక ప్రకటనలో వారు తప్పుబట్టారు. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తు న్నామని ప్రకటించిన వైసీపీ అధిష్టానం అనంతబాబును మళ్లీ ఎందుకు పార్టీలోకి రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించింది. బెయిల్ పై వచ్చిన అనంతబాబు తమను బెదిరిస్తు న్నాడని హత్యకు గురైన సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు వాపోతున్నా వారికి కనీస రక్షణ కల్పించకపోవటంతో వారు వేరే ప్రాంతానికి వెళ్లి తలదాచుకుంటున్నారు. కానీ అనంతబాబు మాత్రం బహిరంగంగా ఊరేగుతున్నాడు. వైసీపీ సభలు, సమావేశాల్లో అనంతబాబుకు రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలకడాన్ని యావత్ దళితజాతి జీర్ణించుకోలేకపోతోంది. దళిత యువకుడిని బహిరంగంగా హత్య చేసిన అనంతబాబును ముఖ్యమంత్రి ఎందుకు భుజాలపై మోస్తున్నారు. దీని ద్వారా ఏం సంకేతం ఇస్తున్నారు? ఇది యావత్ దళిత జాతిని అవమానించడమే? సీఎం జగన్ దళితుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఈ నెల 16వ తేదీన కాకినాడలో తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నాం. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, దళిత మేధావులు హాజరు కావాలని ఆనందబాబు, జవహర్ కోరారు.

# అప్రకటిత కోతలతో ప్రజలకు కరెంటు కష్టాలు...

## జే ట్యాక్స్ పేరిట జగన్ రెడ్డికి కమీషన్లు: రఫీ

- నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డి ప్రజలపై మోపిన విద్యుత్ ఛార్జీల భారం రూ.57 వేల కోట్లకు పైమాటే
- హిందుజా సంస్థ నుంచి 11 ఎకరాలు కొట్టేసిన జగన్, క్విడ్ ప్రోకో పద్ధతిలో ఆ సంస్థకు రూ.2,800 కోట్ల ప్రజాధనం దోచిపెట్టారు
- అక్టోబర్ నెలలోనూ అప్రకటిత విద్యుత్ కోతలతో అల్లాడుతున్న ప్రజలు, రైతాంగం

అమరావతి: జగన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్నిశాఖల్లానే విద్యుత్ శాఖ కూడా ఘోరంగా విఫలమైందని, అక్టోబర్ నెలలోనే ప్రజలు తీవ్రమైన ఎండవేడికి అల్లాడుతుంటే, మరోపక్క అప్రకటిత విద్యుత్ కోతలతో జనంతో ప్రభుత్వం ఆటలాడుతోందని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శించారు. సరైన వర్షాలు లేక, విద్యుత్ లేక, రైతులు కూడా తీవ్రకష్టాలు పడుతున్నారని, గ్రామాల్లో కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియక అన్నదాతలు రాత్రిళ్లు కూడా మోటార్ల వద్దే పడుకుంటున్నారన్నారు. మరోపక్క ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులు సెల్ ఫోన్ వెలుతురులోనే శస్త్రచికిత్సలు చేయాల్సిన దుస్థితి దాపురించిందని విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ కష్టాలు, ప్రజల అవస్థలకు కారణం జగన్ రెడ్డి చేతగానితనం.. అసమర్ధ పాలన కారణమని మండిపడ్డారు. జగన్ రెడ్డి కమీషన్ల కక్కుర్తికూడా మరో ప్రధాన కారణం అన్నారు. రూ.12 వేలకోట్ల ప్రజలసొమ్ము అదనంగా చెల్లించి మరీ జగన్ సర్కార్ షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ నుంచి ట్రాన్స్‌ఫార్మర్లు కొనుగోలు చేసింది. బహిరంగ మార్కెట్ కంటే అధిక ధర పెట్టి, ఒక్కో ట్రాన్స్ఫార్మర్ ను రూ.1,30,000లకు కొన్నారు. నాసిరకం పరికరాల వినియోగం వల్లే థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బ్రేక్ డౌన్స్ జరుగుతున్నాయి. దానికి ప్రభుత్వం సాంకేతిక సమస్యలని సాకుగా చూపుతోంది. హిందుజా సంస్థ నుంచి 11 ఎకరాలు కొట్టేసి, క్విడ్ ప్రోకోగా వారికి రూ.2,800 కోట్ల ప్రజాధనం దోచిపెట్టారు. ఆ సంస్థ నుంచి రూ.12వేల విలువ చేసే ట్రాన్స్ఫార్మర్ ను రూ.18వేలకు కొన్నారు. సెకీ ఒప్పందం ద్వారా ప్రజలపై రూ.20వేల కోట్ల భారం మోపారు. ఇదీ విద్యుత్ రంగంలో జగన్ రెడ్డి సాధించిన ఘనకార్యం. ఇటీవల ఎన్టీపీసీలో 6 యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి బ్రేక్ డౌన్ అయ్యింది. ఒక్క యూనిట్ మాత్రమే పనిచేస్తోందని రఫీ తెలిపారు.

### జగన్ చేతగానితనంతో అప్రకటిత విద్యుత్ కోతలు

విద్యుత్ కోతలతో పాటు, లో ఓల్టేజ్ సరఫరా వల్ల గృహోపకరణాలు, రైతుల మోటార్లు దెబ్బతింటున్నాయి. కరెంట్ కష్టాలు భరించలేక చాలా ప్రాంతాల్లో రైతులు విద్యుత్ సబ్ స్టేషన్లు ముట్టడించడంతో, అక్కడి సిబ్బంది పారిపోయిన సందర్భాలున్నాయి. చాలా ప్రాంతాల్లో విద్యుత్ సమస్యతో రైతులు వరినాట్లు వేయలేక, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలోనే రైతులు విద్యుత్ సమస్యలపై రోడ్డెక్కారు. విద్యుత్ రంగంపై జగన్ సర్కార్ చిత్తశుద్ధితో ఆలోచిస్తే, రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు వచ్చేవి కావు. చంద్రబాబునాయుడి హయాంలో రాష్ట్రం మిగులు విద్యుత్ లో ఉంది. ఇతర రాష్ట్రాలకు నాణ్యమైన విద్యుత్ అందించేస్థాయికి ఏపీ ఎదిగింది. చంద్రబాబు హయాంలో ఏపీ 19,080 మెగావాట్ల మిగులు విద్యుత్ సాధించిన రాష్ట్రంగా నిలిచిందని రఫీ తెలిపారు.

### ప్రజలపై రూ.57వేల కోట్లకు పైగా భారం

జగన్ నాలుగున్నరేళ్లలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపాడు. 2020 ఫిబ్రవరిలో 500 యూనిట్లు దాటి వినియోగించే వినియోగదారులపై యూనిట్ కు రూ.90 పైసలు పెంచి, రూ.1300కోట్ల భారం మోపాడు. 2020 మేలో కరోనా కారణంగా స్లాబుల మార్పుపేరుతో రూ.1500కోట్ల భారం మోపాడు. 2021 ఏప్రిల్ లో కిలోవాట్ కు రూ.10లు పెంచి, రూ.3,542 కోట్ల భారం మోపాడు. 2014-19 ట్రూఅప్ ఛార్జీల పేరుతో రూ.3,669 కోట్ల విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై వేశాడు. 2022 ఏప్రిల్ లో స్లాబుల కుదింపు పేరుతో రూ.3,900 కోట్ల అదనపు భారం వేశాడు. ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ పేరుతో రూ.700 కోట్లు, 2021-22 విద్యుత్ కొనుగోళ్ల సర్దుబాటు పేరుతో రూ.3,082 కోట్లు, 2023 మే నుంచి ఫ్యుయల్ అండ్ పవర్ పర్చేజ్ అడ్జస్ట్‌మెంట్ల పేరుతో రూ.400 కోట్ల భారం మోపాడు. మొత్తంగా దాదాపు రూ.18వేల కోట్లకు పైగా విద్యుత్ ఛార్జీల భారాన్ని జగన్ రెడ్డి జనంపై వేశాడు. ఈ భారం కాక పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులు రూ.36,261కోట్లు, హిందుజా సంస్థకు చెల్లించేందుకు తెచ్చిన అప్పు రూ.2,834కోట్లు. మొత్తం కలిపి రూ.57,148 కోట్ల విద్యుత్ సంస్థల అప్పుల్ని కూడా ప్రజలపైనే వేశాడని రఫీ ఆరోపించారు ప్రతినెలా రకరకాల పేర్లతో విద్యుత్ వినియోగదారులపై భారం వేస్తున్నాడు. ఇంధన ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, విద్యుత్ సుంకం, ఆ సుంకంపై వడ్డీ, ఆ ఛార్జీలు..ఈ ఛార్జీలు అంటూ 2023 మే నెలలో రూ.363 కోట్లు ఇలా భారం వేస్తే, జూన్ లో



రూ.1,804 కోట్లు, జూలైలో రూ.2,462కోట్ల భారం వేశాడు. మొత్తంగా దాదాపు రూ.2,900కోట్ల భారం ప్రజలపై వేశాడు. జగన్ ఛార్జీల పెంపు దెబ్బకి ప్రజలకు కరెంట్ బిల్ పట్టుకుంటేనే షాక్ కొడుతోందని రఫీ అన్నారు.

విద్యుత్ రంగానికి సంబంధించి గతప్రభుత్వం చేసుకున్న పీపీఏలను జగన్ రెడ్డి రద్దు చేశాడు. కేంద్రం చెప్పినా, చంద్రబాబు చెప్పినా వినకుండా పీపీఏలు రద్దు చేసి, మొత్తం గా రాష్ట్రప్రజల్ని చీకట్లలో ముంచాడు. 2014లో టీడీపీ అధికారంలోకి రాకముందు పట్టణాల్లో రోజు 8 నుంచి 12గంటలవరకు విద్యుత్ కోతలు ఉండేవి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక 2018-19 నాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ లో నిలిపారు. దాంతో పాటు, ఐదేళ్లలో చంద్రబాబు రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. ప్రజలపై పైసా భారం వేయలేదు. కర్నూల్లో మెగా సోలార్ పార్క్ ఏర్పాటు చేయించిన చంద్రబాబు, రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంతో పాటు, రాయలసీమ యువతకు ఉపాధి కల్పించాడు. ఆసియాలోనే అతిపెద్ద మెగా సోలార్ పార్క్ గా అది నిలిచింది. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిని చంద్రబాబు బాగా పెంచారు. జగన్ రెడ్డి వచ్చాక విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన అన్ని వ్యవస్థలు కుదేలయ్యాయి. చివరకు ఈ ముఖ్యమంత్రి పరిశ్రమలకు పవర్ హాలిడేలు ప్రకటించే దుస్థితికి వచ్చాడు. టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో 36లక్షల గృహవిద్యుత్ కనెక్షన్లు అందిస్తే, జగన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో కేవలం 8లక్షల కనెక్షన్లు మాత్రమే ఇచ్చాడు. చంద్రబాబు హయాంలో 3.26 లక్షల వ్యవసాయ మోటార్లకు విద్యుత్ కనెక్షన్ అందిస్తే, జగన్ రెడ్డి కేవలం 17వేల కనెక్షన్లు మాత్రమే అందించాడు. విద్యుత్ రంగమే కాదు.. ఏ అంశంలో చూసినా చంద్రబాబుకి, జగన్ రెడ్డికి ఆకాశానికి.. నేలకు ఉన్నంత తేడా ఉందని రఫీ విమర్శించారు.

### హైదరాబాద్ లో 11ఎకరాల కోసం జగన్, ప్రజల సొమ్మును చెల్లించాడు

అధికధరకు బయట మార్కెట్లో విద్యుత్ కొనడం...తన దోపిడీ. కమీషన్ల భారాన్ని ప్రజలపై వేయడం జగన్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. కేవలం కమీషన్ల కోసమే షిరిడీసాయి, హిందుజా వంటి సంస్థల్ని జగన్ తన బినామీ కంపెనీల్లా మార్చుకున్నాడు. ట్రాన్స్ఫార్మర్లు, ఇతర పరికరాల కొనుగోళ్ల కోసం షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ సంస్థకు మొత్తంగా రూ.2,624కోట్లు చెల్లించారు. హిందుజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ నుంచి విద్యుత్ కొనకుండానే స్థిరఛార్జీల పేరుతో రూ.2,834 కోట్లు చెల్లించాలని జగన్ సర్కార్ ఆదేశించింది. ఆ డబ్బు చెల్లించడానికి ఆర్.ఈ.ఎల్ నుంచి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ 9.5 శాతం వడ్డీతో అప్పు తీసుకోవాలని విద్యుత్ డిస్కంలను ప్రభుత్వమే అదేశించింది. హిందుజా సంస్థకు చేసిన చెల్లింపులు చట్టవిరుద్ధమని న్యాయనిపుణులు చెప్పినా ముఖ్యమంత్రి తన సొంత ప్రయోజనాలకోసం ఆ సంస్థకు ప్రజల సొమ్మును దోచిపెట్టారు. అందుకు ప్రతిఫలంగా హిందుజా సంస్థకు చెందిన హైదరాబాద్ లోని 11ఎకరాలు క్విడ్ ప్రోకో పద్ధతిలో తన పరం చేసుకున్నారు. ఇలా సొంత లాభం కోసం జగన్, విద్యుత్ సంస్థల్ని దెబ్బతీసి, వాటిని అడ్డం పెట్టుకొని ప్రజలపై భారీస్థాయిలో భారం వేస్తున్నాడని రఫీ ఆరోపించారు.

### కమీషన్లకోసమే జగన్ అధికధరకు విద్యుత్ కొనుగోలు

విద్యుత్ ఉత్పత్తిపై దృష్టిపెట్టకుండా, తక్కువ ధరకు లభించేచోట విద్యుత్ కొనకుండా, కేవలం తన కమీషన్ల కోసమే జగన్ అధిక ధరకు విద్యుత్ కొంటున్నాడు. మైలవరం సోలార్ ప్లాంట్ పై దాడి చేయడం.. గ్రీన్ ఎనర్జీ పీపీఏలు రద్దుచేయడం... రివర్స్ టెండరింగ్ పేరుతో 960 మెగాయూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేయలేకపోవడం, కావాల్సిన స్థాయిలో బొగ్గుని నిల్వచేయకపోవడం, గ్యాస్ అధారిత ప్లాంట్లను గాడిలో పెట్టడం వంటి ఎలాంటి చర్యలకు జగన్ పూనుకోలేదు. నాలుగున్నరే ళ్లలో జగన్ రెడ్డి ఒక్క యూనిట్ విద్యుత్ అదనంగా ఉత్పత్తి చేసింది లేదు. విద్యుత్ కోతల వల్ల రాష్ట్రం కుదేలవుతున్నా.. కోతలు లేవనే బుకాయిస్తున్నారు. కోతలున్నాయని చెప్పుకోవడానికి జగన్ రెడ్డికి నామోషీ, రాష్ట్రానికి సక్రమంగా విద్యుత్ అందించలేని జగన్ రెడ్డి.. ముఖ్యమంత్రి పదవిలో కొనసాగడానికి అనర్హుడు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు లేకుండాపోతాయని రఫీ తేల్చిచెప్పారు

---

## చంద్రబాబును మానసికంగా ఏమీ చేయలేక..

# శారీరకంగా ఇబ్బందిపెట్టే యత్నం

- డాక్టర్లు సూచించిన వైద్యాన్ని చంద్రబాబుకు ఎందుకు అందించడం లేదు?
- నిలదీసిన మాజీ మంత్రులు కొత్తపల్లి జవహర్, పీతల సుజాత

రాజమహేంద్రవరం : టీడీపీ అధినేత చంద్రబాబును ఈ ప్రభుత్వం మానసికంగా ఏమీ చేయలేక శారీరకంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందని మాజీ మంత్రులు కొత్తపల్లి జవహర్, పీతల సుజాత ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 12న చంద్రబాబుకు డాక్టర్లు పరీక్షలు చేసి శరీరంపై బొబ్బలు, అలర్జీ వచ్చాయని చెప్పారని, దానికి తగ్గ వైద్యం డాక్టర్లతో అధికారులు ఇంతవరకూ ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. రాజమహేంద్రవరంలోని కేంద్రకారాగారంలో నారా లోకేష్, భువనేశ్వరి, తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ చంద్రబాబుతో శనివారం ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర కారాగారం వద్ద కొత్తపల్లి జవహర్, పీతల సుజాత మీడియాతో మాట్లాడారు. జవహర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం చంద్రబాబుకు వచ్చిన వ్యాధులకు చల్లటి వాతావరణంలో ఉండకపోతే మరింత ఇబ్బంది పడాల్సి వస్తుందని డాక్టర్లు చెప్పారు. వ్యక్తిగత వైద్య సిబ్బంది కూడా చంద్రబాబుకు వచ్చిన వ్యాధి ప్రమాదకరమైనదని చెప్పారు. గుండెకు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని చెప్పారు. హైపర్ ట్రోఫిక్ కార్డియోమయోపతి అనే వ్యాధి చంద్రబాబుకు ఉంది..దీని వల్ల ప్రాణానికే ప్రమాదమని వ్యక్తిగత వైద్యులు నివేదిక ఇచ్చారు. జైల్లో కనీస సౌకర్యాలు లేకుండా ఇబ్బంది పెడుతున్నారు. భూగర్భంలో పెట్టినా చంద్రబాబును మానసికంగా ఏమీ చేయలేరు..అందుకే ఆరోగ్యపరంగా హింసించాలని చూస్తున్నారు. సజ్జల స్క్రిప్టును చదివే అధికారులారా ఖబడ్దార్..ఇంతకింత మీరు భవిష్యత్తులో అనుభవిస్తారు. చంద్రబాబుకు హాని తలపెడితే ఆందోళనలకు దిగుతాం. లోకేష్, భువనేశ్వరి ముఖ కవళికలను చూస్తేనే చంద్రబాబు ఎంతలా ఇబ్బంది పడుతున్నారో తెలుస్తోంది. 12వ తేదీన డాక్టర్లు చేసిన పరీక్షలకు ఎందుకు వైద్యం నిర్వహించడం లేదు.? ఈ వయసులో ఏదన్నా వ్యాధి వస్తే తగ్గడానికి ఎంతో సమయం పడుతుంది. అందువల్ల వెంటనే తక్షణ వైద్యం అందించాలి. 12వ తేదీన డాక్టర్లు పరీక్షలు చేస్తే వాస్తవ నివేదికను ఈ రోజు దాకా డీఐజీ బయటపెట్టలేదు..ఈ అలస్యానికి అర్థం ఏమిటని నిలదీశారు.

పీతల సుజాత మాట్లాడుతూ...చంద్రబాబును జైల్లో పెట్టినప్పటి నుండి మేం చెప్తూనే ఉన్నాం..సరైన సౌకర్యాలు లేవు..భద్రత లేదు. అనారోగ్యానికి గురయ్యేలా చల్లటి నీళ్లు స్నానానికి ఇస్తున్నారని చెప్తే వేడినీళ్లు కావాలా అని వైసీపీ నేతలు హేళనగా మాట్లాడుతున్నారు. వాటర్ ట్యాంకర్లో నీళ్లు కూడా శుభ్రంగా లేవు. చంద్రబాబును అంతమొందించే కుట్ర జరుగుతోందని ప్రజల్లో అనుమానం ఉంది.



చంద్రబాబును చూసి బాధలో ఏమీ చెప్పలేక భువనేశ్వరి, లోకేష్ మీడియా ముందుకు రాలేదు. ఈనెల12న టెస్టులు చేస్తే ఇప్పటి దాకా ఎందుకు బయటపెట్టలేదు..వైద్యం ఎందుకు చేయలేదు.? సజ్జలే ఇవన్నీ నడిపిస్తున్నారు. చంద్రబాబుపై కక్ష తీర్చుకుంటున్నారు. చంద్రబాబుకు ఏదైనా అయితే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు.

# ప్రమాదంలో చంద్రబాబు ఆరోగ్యం!

చంద్రబాబు ఆరోగ్యం పై కూడా వెటకారాలు చేస్తున్నవారు తినేది అన్నమా? అసిద్దమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలు లో వున్న ప్రతిపక్ష నాయకుడి చంద్రబాబు ఆరోగ్యం ఆందోళనకరంగా తయారైంది. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ ఎక్కువ రోజులు జుడీషియల్ రిమాండ్ లో వుంచి అనారోగ్య కారణాలతో అంతమొందించే కుట్ర చేస్తున్నది జగన్ ప్రభుత్వం. ఏ తప్పు చెయ్యకపోయినా చంద్రబాబు పట్ల రాక్షసంగా వ్యవహరిస్తుంది ప్రభుత్వం. జగన్ రెడ్డికి ఎవరి ప్రాణాలన్నాలెక్కలేదు.విలువలేదు.ప్రభుత్వ వైద్యుల నివేదిక ప్రకారం చంద్రబాబు ఆరోగ్యసమస్యలు తీవ్రంగా వున్నాయి. వైధ్యుల నివేధికను బయట పెట్టకుండా అంతా బాగుంది అంటూ జైలు అధికారులు చెప్పిన దానికి భిన్నంగా చంద్రబాబును పరీక్షించిన వైద్యుల నివేదిక వుందని ఆయన వ్యక్తిగత వైద్యులు తేల్చారు. చంద్రబాబుకి హైపర్ ట్రోపిక్ కార్డియో మైయోపతి సమస్య వున్నదని ఈ సమస్య కారణంగా డీ హైడ్రేషన్ తో గుండె పైనా ప్రభావం చూపే అవకాశం వుందని ఆందోళన వ్యక్తం చేశారు వైద్యులు.కానీ ప్రభుత్వం చిన్నది చేసి చూపించడం దారుణం.దీనిని బట్టి ఆయన ఆరోగ్యాన్ని జైల్లో క్షీణింప చేసేందుకు సీయం జగన్ రెడ్డి కుట్ర పన్నినట్లు అర్థం అవుతుంది. చంద్రబాబు జైలులో భయంకరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఎండ వేడి -ఉక్కపోత - తిరగని ప్యాను -దోమలు- కలుషిత నీటితో ఇబ్బంది పడుతున్నారు. కావాలనే ఆయనను ఇబ్బంది పెట్టాలనే ప్రభుత్వం అపరి శుభ్రమైన జైలులో నిర్బంధించడం హృదయవిదారకం. అపరిశుభ్రత ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆయనకు సకాలంలో వైద్యం కూడా అందట్లేదు. అయనకు వ్యక్తిగత డాక్టర్లతో తక్షణ వైద్య సహాయం అందించాల్సిన అవసరమున్నది. కానీ చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై వాస్తవాలు బయటికి రాకుండా ప్రభుత్వం ఆయన ప్రాణాలతో చెలగాట మాడుతున్నది. డీహైడ్రేషన్, చర్మసంబంధిత సమస్యలతో బాధపడుతున్న చంద్రబాబుని తక్షణమే ఆయన వ్యక్తిగత వైద్యుల పర్యవేక్షణలో కేంద్రప్రభుత్వ వైద్యసంస్థ ఎయిమ్స్‌కు లేక మంచి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాల్సి వుంది. చంద్రబాబు ప్రాణాలకు ముప్పు ఉందని కుటుంభ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబుపై స్టెరాయిడ్లు ప్రయోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం దారుణం.చంద్రబాబుకు ప్రాణాలకు హాని తలపెట్టాలన్న దురుద్దేశంతో కుట్రలు పన్నుతున్నది ప్రభుత్వం.రాష్ట్రంలో ప్రమాదకరమైన క్రిమినల్ నేర చరిత్ర వున్న వ్యక్తి చేతిలో అధికారం వున్నది. కావునా రానున్నఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడానికి రాజకీయ ప్రత్యర్థి చంద్రబాబును అడ్డు తొలగించు కోవడానికి కూడా వెనకాడని వ్యక్తి ముఖ్యమంత్రిగా వున్నాడు. కనికరం,మానవత్వం లేని పగ పట్టిన ముఖ్యమంత్రిని నమ్మడానికి వీలు లేదు.అధికారం కోసం చంద్రబాబును అడ్డు తొలగించుకోవడానికి ఏదైనా చేయగల క్రూర మనస్తత్వం గల వ్యక్తి జగన్ రెడ్డి. గతంలో రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నసమయంలో పరిటాల రవి హత్య కేసులో ముద్దాయిలుగా వున్న ఇద్దరు వ్యక్తులను జైలు లో మట్టు పెట్టిన చరిత్ర వున్నది.అధికారంకోసం సొంత ఇంట్లో సొంత బాబాయిని గొడ్డలితో చంపి శవానికి కుట్లు వేసి గుండె పోటుగా చిత్రించి నమ్మించాలని చూసిన చరిత్ర మన కళ్ల ముందున్న సాక్ష్యాలు.కావునా అధికారం కోసం చంద్రబాబు కు ఎటువంటి హాని తలపెట్టి అయినా చేతులు దులుపుకోగల దుర్మార్గులు అధికారంలో వున్నారు.ఎంత వెతికినా జగన్మోహన్ రెడ్డిలో సుగుణమే కనిపించదు.క్రూరత్వమే తప్ప మానవత్వం లేదు.విద్వేషం తప్ప,విజ్ఞత తెలియదు.అప్రజాస్వామికమే తప్ప,ప్రజాస్వామ్యం లేదు. స్వార్ధమే తప్ప,నిస్వార్ధం తెలియదు.జగన్మోహన్ రెడ్డి విష కౌగిలిలో చిక్కి ఆంధ్రప్రదేశ్ ఉక్కిరి బిక్కిరి అవుతుంది. విషమించిన పరిస్థితులను చూసి విషన్నవదనంతో వున్నారు కుటుంభ సభ్యులు.

వినాశ కాలే విపరీత బుద్ధి అంటారు మన పెద్దలు. అంతిమ గడియలు సమీపిస్తున్న కొద్ది విపరీత బుద్దులు పుడుతున్నాయి.చంద్రబాబు అరోగ్య సమస్యపై అధికార పార్టీ నాయకులు అడ్డగోలుగా వెటకారాలు చేస్తున్నారు. 73 ఏళ్ల వయసున్న నాయకుడి ఆరోగ్యంపైనా అవహేళనగా మాట్లాతూ తమ బుద్ది ఎలాంటిదో మరోసారి బయటపెట్టుకున్నారు. నిజంగా మనుషులకు పుట్టి మనిషి జన్మ ఎత్తి, మానవత్వం వున్నవారు,అయిదేళ్ళ తో అన్నం తినే వారు ఎవరు కూడా చంద్రబాబు ఆరోగ్యం పట్ల ఇంత దారుణంగా మాట్లాడరు. స్కిల్ డెవల్‌పమెంట్ ప్రాజెక్టు కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 37 రోజులు అవుతుంది. ఇప్పటి వరకు ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి ఆందోళనలూ తలెత్తలేదు. గత వారం రోజుల నుండి డీహైడ్రేషన్, స్కిన్ అలర్జీ వంటి అరోగ్య సమస్యలు తలెత్తడంతో చంద్రబాబు అరోగ్యంపై అయన అభిమానులు,పార్టీ కార్య కర్తలు, కుటుంబ సభ్యులూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జాతీయ స్థాయులో దీనిపై చర్చ జరుగుతోంది. ఇప్పటి వరకు చంద్రబాబు ఆస్పత్రిలో చేరి చికిత్స పొందాల్సిన తీవ్ర సమస్యలు ఆయన జీవితంలో ఎప్పుడూ రాలేదు. దీనికి ఆయన అనుసరించిన జీవన శైలే ప్రధాన కారణం. ఆరోగ్యం విషయంలో అయన అత్యంత జాగ్రత్తగా ఉంటారు. నిత్యం వ్యాయామం, యోగా చేస్తారు. కచ్చితమైన ఆహార నియమాలు పాటిస్తారు. అందువల్లే. ఈ వయసులో కూడా ఆయన మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారు.

ఆరోగ్య రీత్యా ఆయన చల్లటి వాతావరణంలో ఏసీ ఉండటం అవసరం. జైల్లో అ సదుపాయం లేదు. కానీ ఇప్పటిదాకా చంద్రబాబు ఏసీ సదుపాయం కావాలని కోర్టును కూడా కోరనే లేదు. కానీ అయన వయస్సు ను, రాజకీయ చరిత్రను,హోదాను గౌరవించి ఏసీ సదుపాయం కల్పించాల్సిన ప్రభుత్వ పెద్దలు ఇష్టాను సారం ఏసీ ఇవ్వడానికి ఇదేమన్నా అత్తగారిల్లా? అంటూ ప్రభుత్వ బ్రోకర్ సలహాదారుడు వెటకారంగా మాట్లాడు తున్నారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ప్రభుత్వ పెద్దలు అవహేళనగా మాట్లాడుతుండటం భాధ కలిగిస్తుంది. నిజంగా చంద్రబాబు వ్యక్తిగత వైద్యులను పిలిపించి చికిత్స చేయిస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్ట మేమిటి? చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని, వయసును పరిగణనలోకి తీసుకోకుండా స్కిన్ అలర్జీతో ప్రాణాలు పోతాయా అని,చంద్రబాబు ఆరోగ్యంపై తెలుగుదేశం పార్టీ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని, కోర్టు అనుమతి ఇవ్వడంతో అయనకు భోజనం ఇంటి నుండి వస్తుందని అయినా ఎలర్జీ వచ్చిందంటే దానిలో మీరే ఏమైనా కలుపుతున్నారేమో అని, ఆయనకు ప్రాణహాని ఉందని అంటున్నారు. ఆ మాటకు వస్తే ఆయన కుటుంబ సభ్యులపైనే అనుమానం ఉందని,గంటలో పోయేవారికి మాత్రమే హెల్త్ బులిటెన్ విడుదల చేస్తారని తాడేపల్లి ప్యాలెస్ బ్రోకర్ సజ్జల అనడం అంటే సజ్జల తినేది అన్నమా? అసిద్దమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికార మధంతో,కళ్ల కావరంతో ఇష్టాను సారం మాట్లాడుతున్నారు.వైసీపీ నాయకులకు మాత్రం ఎవరిని చంపినా అగమేగాల మీద బెయిల్ వస్తుంది.వైసీపీ నాయకులు ఏ జైలులో ఉన్నా సకల సదుపాయాలకు కొదవే ఉండదు. వివేకా హత్య కేసులో అరెస్టయిన వైఎస్ భాస్కర్ రెడ్డి తనకు నలతగా ఉందనగానే హుటాహుటిన నిమ్స్‌కు తరలించారు. ఆయనకు ఆరోగ్య కారణాలతో ఎస్కార్ట్ పెరోల్ కూడా ఇచ్చారు. ఆయన ఆరోగ్యంపై ఎవరూ అనుమానాలు వ్యక్తం చేయలేదు. అవహేళనగా మాట్లాడలేదు. చంద్రబాబు విషయంలో గాలి మనుషులు గాలి మాటలు మాట్లాడుతున్నారు. చంద్రబాబు అరోగ్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం దారుణంగా, ఆయన ప్రాణాలకు ప్రమాదం తెచ్చే రీతిలో వ్యవహరిస్తున్నది అనడంలో సందేహం లేదు.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి చంద్రబాబు దాడులు కోవసాగిస్తూ ఆయన అడ్డు తొలగించుకోవడమే లక్ష్యంగా సాగిస్తున్నజగన్ పాలన జైలులో వున్న చంద్రబాబు అరోగ్యం పైనా అందరూ అందోళన చెందుతున్నారు.ఇప్పటికే ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం చంద్రబాబు కు వున్న ఎన్ ఎస్ జి భద్రతా సిబ్బందిని తొలగిస్తే ఆయన ఫినిష్ అవుతాడు అని మాట్లాడారు.కావునా పరమ దుర్మార్గ మైన జగన్ ప్రభుత్వాన్ని నమ్మడానికి వీలు లేదు.

అధికార మదంతో,కండకావరంతో సజ్జల చంద్రబాబు పై విషం కక్కుతున్నారు.అవినీతి,అరాచక పాలన పై ప్రజాగ్రహం వెల్లువెత్తడంతో సహనం కోల్పోయి అసహనంతో ఆధారాలు లేకుండా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పై పిచ్చి కూతలు కూస్తూ అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారు. అధికారానికి అంతిమ ఘడియలు సమీపించడాన్ని తట్టుకోలేక చంద్రబాబు పై నోరు పారేసుకోవడం సజ్జల అజ్ఞానాని కి,అహం కారానికి నిదర్శనం. చంద్రబాబును విమర్శించడానికి అసలు ఈ సజ్జల ఎవ్వరు? ఒక సలహా దారుడిగా ప్రభుత్వం వద్ద జీతం తీసుకొంటున్న ఒక ఉద్యోగి మాత్రమే. ఒక ప్రజా ప్రతినిధి కాదు. ఇతగాడు ఎన్నడూ ప్రజలతో ఎన్నుకోబడలేదు. సాక్షి పేపరు ఆఫీసులో జర్నలిస్ట్ గా పనిచేస్తున్న ఈయనను ప్రభుత్వం సలహా దారుడిగా నియమించుకొన్నది. ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాల్సిన సజ్జల ప్రతిదానికి ప్రెస్ మీట్ పెట్టి పెద్ద పోటుగాడిగా చంద్రబాబు పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు.సజ్జలకు చంద్రబాబును ప్రశ్నించడానికి ,విమర్శించడానికి ఉన్న అర్హతలేమిటి ?ప్రభుత్వం వద్ద జీతం తీసుకొంటు ప్రతిపక్షనాయకుడిని విమర్శించడం ఏమిటి ? చంద్రబాబు పై సజ్జల చేస్తున్న విమర్శలు అయన యజమాని సంబర పడటానికి పనికి వస్తాయి తప్ప ప్రజలకు పనికి రావు. సలహా దారుడు,సలహా దారుడుగానే ఉండాలి.సజ్జల వంటి కుక్క మూతి పిందెలు సలహాలు ఇవ్వబట్టే ఆంధ్రప్రదేశ్ సర్వ నాశనం అయింది.చంద్రబాబు బూట్లు పాలీష్ వెయ్యడానికి కూడా పనికి రాని సన్నాసులు అందరూ ఆయన పై కాలకూట విషం కక్కు తున్నారు. ఏది ఏమైనా ఈ దుర్మార్గపు ప్రభుత్వం చంద్రబాబును అనారోగ్య కారణాలతో అంతమొందించే కుట్ర చేస్తున్నది. వ్యవస్థలను మెనేజ్ చేస్తూ చంద్రబాబును ఎక్కువ రోజులు రిమాండ్ లో ఉంచడానికి కుట్ర చేస్తున్నది.చంద్రబాబు ఆరోగ్యంగా వుండాలని,ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆయన అభిమానులు,పార్టీ కార్యకర్తలు,ప్రార్ధనలు చేస్తున్నారు.

## చంద్రబాబు ప్రాణాలతో జగన్ రెడ్డి చెలగాటం

- మండిపడ్డ టీడీపీ నేత మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు



**గుంటూరు (చైతన్యరథం):** చంద్రబాబు ప్రాణాలతో జగన్ రెడ్డి చెలగాటం ఆడుతున్నారని గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆరోగ్య సమస్య చాలా తీవ్రంగా ఉన్నప్పటికీ అంతా బావుందని జైలు అధికారులు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. డీహైడ్రేషన్ కారణంగా ఈ సమస్యలు తలెత్తుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. చంద్రబాబు ఆరోగ్యం పట్ల వైసీపీ నేతలు ఎగతాళి చేయడం వారి సంస్కారహీనతకు నిదర్శనం. అనారోగ్యంతో బాధపడుతుంటే జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. అయనకు ఏదైనా జరిగితే వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. తక్షణమే వైద్య నివేదికలు బహిర్గతం చేయాలి.

అయనకు కావాల్సిన మందులు, చల్లటి వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ వైద్యసంస్థలకు అయనను తరలించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి. సొంత బాబాయి ప్రాణాలనే తీసిన వారికి చంద్రబాబుకు హాని చేయడం పెద్దలెక్క కాదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చంద్రబాబు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మంత్రి కొట్టు సత్యనారాయణ వ్యాఖ్యలు అర్ధరహితం

- సభ్య సమాజం అసహ్యించుకునేలా దిగజారి ప్రవర్తన
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్




విజయవాడ (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అయన కుటుం సభ్యుల నుంచి ప్రాణహానీ ఉందని మంత్రి కొట్టు సత్యనారాయణ వ్యాఖ్యలు సభ్యసమాజం అసహ్యించుకునేలా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్ మండిపడ్డారు. మంత్రిగా కొట్టు సత్యనారాయణ దిగజారి ప్రవర్తిస్తున్నారని, చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యుల నుండి గానీ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నుండి గానీ ఎటువంటి ప్రాణహాని ఉండదని తాము హామీ ఇస్తున్నామని, గత ఎన్నికల ముందు జగన్‌రెడ్డి బాబాయ్ వివేకానంద రెడ్డి హత్యనీ అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో లబ్ది పొందాడని అన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీలోని ఏ నాయకుడి చావును ఉపయోగించుకుని జగన్ రెడ్డి ఎన్నికలకు వెళ్తాడోనని వైసీపీ నాయకులు బయంతో బతుకుతున్నారని అన్నారు.

గత రెండు రోజుల క్రితం వైఎస్ విజయమ్మ కారుకు ఒంగోలు సమీపంలో రోడ్డు ప్రమాధం జరగడం వెనుక ఏమైనా మతలబు ఉందా? అని అనుమానం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల సమయానికి జగన్‌రెడ్డి అధికార దాహానికి ఎవరు బలైపోతారోనన్న భయంగా ఉందన్నారు. అధికారం కోసం కుటుంబ సభ్యుల్ని బలిచేయడానికి సైతం జగన్ రెడ్డి వెనుకాడడని, గతంలో జరిగిన పరిణామాలు ఇందుకు నిదర్శమన్నారు. కొట్టు సత్యనారాయణ బాధ్యతగల మంత్రి ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలు చేయడం తగదని కొత్త నాగేంద్ర కుమార్ హితవు పలికారు. వైసీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టడం ఖాయమన్నారు.

# చంద్రబాబు ఆరోగ్యం కోసం పూజలు

# అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ 32వ రోజూ కొనసాగిన ఆందోళనలు











అమరావతి:

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ టీడీపీ శ్రేణుల ఆందోళనలు 32వ రోజు శనివారం కూడా కొనసాగాయి. చంద్రబాబు విడుదల కావాలని కాంక్షిస్తూ చర్చిలు, దేవాలయాల, మసీదులలో ప్రార్థనలు నిర్వహించారు. వివిధ దేవాలయాల్లో తెలుగు మహిళల అధ్వర్యంలో హనుమాన్ చాలీసా పఠించారు. బాబుతో నేను కార్యక్రమం ద్వారా ఇంటింటి ప్రచారంతో పాటు ప్రజావేదిక ద్వారా అక్రమ అరెస్ట్ ను ఖండించారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పాలకొల్లులో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం ఇస్సపాలెంలో టీడీపీ నాయకుల అధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. చంద్రబాబు ఆరోగ్యం మెరుగుపడాలని ఇస్సపాలెం మహంకాళీ ఆలయం వరకూ పాదయాత్ర చేపట్టారు. ఆలయం ఎదుట వెయ్యి కొబ్బరికాయలు కొట్టారు. చంద్రబాబుకు మద్దతుగా తుళ్లూరులో రాజధాని రైతులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. నందిగామ మండలం అంబారుపేట శ్రీ సత్తెమ్మ తల్లి దేవాలయంలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సుదర్శన హోమాన్ని నిర్వహించారు. మంత్రాలయం నియోజకవర్గ ఇంఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి, ఆదోని నియోజకవర్గ ఇంఛార్జ్ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో తారాపురం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డోన్ నియోజకవర్గ ఇంఛార్జ్ మన్నే సుబ్బారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ సంఘీభావం తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో అమరణ నిరాహార దీక్ష చేపట్టారు. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం కనపర్రు బాలయేసు చర్చిలో విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు పూదోట సునీల్ ఆధ్వర్యంలో మోకాళ్లపై నడిచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అరకు నియోజకవర్గం ఇంచార్జ్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ విగ్రహం ఎదుట మోకాళ్ళపై నించొని చేతులుకి సంకెళ్లతో నిరసన తెలిపారు. అద్దంకిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తిరుపతి నియోజకవర్గంలో వూకా విజయ్ అధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి శ్రీవారికి మొక్కులు చెల్లించారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలో వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాలలో పొలిట్ బ్యూరో సభ్యుడు గుమ్మడి సంధ్యారాణి, గోరంట్ల బుచ్చియ్య చౌదరి, బొండా ఉమామహేశ్వరరావు, పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, తెనాలి శ్రావణ్ కుమార్, జీవి అంజనేయులు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, గంటా శ్రీనివాసరావు, పిజి.వి.ఆర్ నాయుడు(గణబాబు), వేగుళ్ళ జోగే శ్వరరావు, ఆదిరెడ్డి భవాని, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికు మార్, మాజీ మంత్రులు కిడారి శ్రావణ్, బందారు సత్యనారాయణ మూర్తి, గొల్లపల్లి సూర్యారావు, దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రత్తి పాటి పుల్లారావు, కన్నా లక్ష్మినారాయణ, పరిటాల సునీత, పల్లె రఘునాథ్ రెడ్డి, భూమా అఖిల ప్రియ, నియోజ కవర్గ ఇంఛార్జులు, రాష్ట్ర, మండల నాయకు లు, తెలుగు మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు











# బొండా ఉమా నేతృత్వంలో 20వ రోజు సంతకాల సేకరణ

- పిచ్చోడిని రాళ్లతో తరిమి తరిమి కొట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధం
- రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది
- ప్రజలనే దేవుళ్ళుగా పూజించే చంద్రబాబుపై కక్షసాధింపు చర్యలా..



అమరావతి(చైతన్యరథం) : అక్రమంగా అరెస్ట్ చేసిన చంద్రబాబుకు మద్దతుగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 31వ డివిజన్ ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రెస్ సెంటర్ వద్ద "నేను సైతం బాబు కోసం" కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజల చేత సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా..టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు సెంట్రల్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వర పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోండా ఉమ స్థానికుల చేత సంతకాల సేకరణ చేపించిన అనంతరం మాట్లాడుతూ...నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టు,పార్టీ శ్రేణు లపై జరిగిన దమనకాండ, జగన్ రెడ్డి కక్ష పూరిత రాజకీయాలకు నిరసనగా "బాబు తో నేను" సంతకాలు సేకరణ జరుగుతున్నదని, సెంట్రల్ నియోజకవర్గం లోని ప్రతి సెంటర్లో ఈ కార్యక్రమం గత 20 రోజులుగా చేపడుతున్నామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ "పిచ్చోడిని రాళ్లతో తరిమి తరిమి కొట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారు. రాష్ట్రం కోసం, దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసి, ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడిన చంద్రబాబుని ఇన్ని ఇబ్బందులు పెట్టడం చాలా దురదృష్టకరం. నాలుగున్నర దశాబ్దాలుగా సమాజం అనే దేవాలయంలో ప్రజలనే దేవుళ్ళుగా పూజి స్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పై రాజకీయ కక్ష సాధింపులు పరాకాష్టకి చేరాయి. నియంతలా సైకో జగన్ సాగిస్తున్న విధ్వంస పాలనపై ప్రజల్ని చైతన్యవంతులను చేస్తూ ఏపీలో ప్రజాస్వా మ్య పరిరక్షణ ఉద్యమం చేపట్టి మహోద్య మంగా మార్చిన చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి, అక్రమంగా అరెస్ట్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడిచారు,ఫ్యాక్షన్ బుద్ధితో జగన్ తన పైశాచిక అనందం కోసం 74 ఏళ్ల వయస్సులో ఉన్న టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుపై వేధింపులకు దిగారు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివ రావు, మాజీ కార్పొరేటర్ పిన్నమరాజు త్రిమూర్తి రాజు,ఘంటా కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్షులు పడమటి రామకృష్ణ, దెందుకూరి మురళీ కృష్ణంరాజు, సందిరెడ్డి గాయత్రి, చంద్రశేఖర్, అల్లు రమేష్, సుబ్బారావు, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం !

- టీడీపీ నేతల ఆకస్మిక తనిఖీలో బయటపడ్డ వైనం
- టీడీపీ గుంటూరు తూర్పు ఇంచార్జీ నజీర్

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 20 గంటలుగా చనిపోయిన మృతదేహాలను పక్కన పెట్టి క్యాజువ్వాలిటీలో రోగులకు సిబ్బంది వైద్యం చేస్తున్నారు. టీడీపీ నేతల ఆకస్మిక తనిఖీలో బయటపడ్డ వైనం. అకస్మిక తనిఖీకి వచ్చిన టీడీపీ తూర్పు ఇందార్జీ నజీర్ అహమద్ ఆసుపత్రిలో పరిస్థితి చూసివిస్మయం చెందారు. క్యాజువ్వాలిటీ లో గత 20 గంటలుగా చనిపోయిన మూడు మృతదేహాలను పక్కనే పెట్టి వైద్యం చేస్తున్నారని, తక్షణమే మృతదేహాలను మార్చురీకి తరలించాలని డిమాండ్ చేశారు.

సరైన వైద్యం అందక రోగులు ఇబ్బందులు పడుతున్నారని నజీర్ అగ్రహం వ్యక్తం చేశారు. ఒకొపక్క ముఖ్యమంత్రి జగనన్న అరోగ్య సురక్ష పేరుతో సభలు పెట్టి సొంత మీడియాలో ఉదరకొడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. పలు జిల్లాల నుంచి అరోగ్యపరమైన సమస్యలతో రోగులు వస్తుంటే తగిన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అరోపించారు. రోగులకు అవసరమైన మందులు, వైద్యపరికారాలను ,రక్తపరిక్షా కేంద్రాలు,ఎక్స్ రే ,అపరేషన్ థియేటర్స్, వైద్య ,నర్సింగ్ సిబ్బందిని పెంచాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు.



## నాలుగేళ్లుగా చేయనిది నాలుగు నెలల్లో ఉత్తరాంధ్రకు ఏం చేస్తాడు..?

- జగన్‌రెడ్డిపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ ఫైర్



విజయవాడ(చైతన్యరథం) : ప్రాంతాల మధ్య విద్వేషా లను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశ్యంతోనే ఎన్నికలకు నాలుగు నెలల ముందు ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం జగన్ మోహన్ రెడ్డికి గుర్తుకొచ్చిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ పేర్కొన్నారు. 22 మంది ఎంపీలు ఉండి, ప్రత్యేక విమానంలో పదేపదే ఢిల్లీ పర్యటన చేసే ముఖ్యమంత్రి విశాఖ మెట్రో రైలుకు డిపిఆర్ అయినా సాధించారా అని ప్రశ్నించారు. రైల్వే జోన్ పనులు ఎంత వరకు వచ్చాయి, పోలవరం, గంగవరం పోర్టు, స్టీల్ ఫ్యాక్టరీకి ఏం సాయం చేశారో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు.

నాలుగున్నర ఏళ్ళలో రాయలసీమకు, కోస్తాంధ్రకు ఏ అభివృద్ధి చేయలేదని, అలాంటిది ఉత్తరాంధ్ర అభివృద్ధి చేస్తామని చెప్తున్న ఊసరవెల్లి కబుర్లు ఉత్తరాంధ్రా నమ్మదని అన్నారు. నాటి చంద్రబాబు చొరవతో విశాఖకు తరలి వచ్చిన ఆదానీ డేటా సెంటర్, లూలు గ్రూప్ లను తరిమేసి ఉత్తరాంధ్రా విశాఖకు ఉపాధి ఉద్యోగాలు లేకుండా చేశారని విమర్శించారు. అధికారం వచ్చిన నాటినుండి ఒక వ్యూహం ప్రకారమే విశాఖలో పెద్ద ఎత్తున అక్రమించుకున్న భూముల విలువ పెంచుకోవడానికే ఈ రాజధాని మార్పు నాటకమన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ఈ కాలంలో ఎక్కడి నుండైనా ఫైళ్లను తనిఖీ చేసే వెసులుబాటు ఉన్న కేవలం తన పంతాన్ని నెగ్గించుకోవడానికి, తమ ఆస్తుల విలువను పెంచుకోవడానికి క్యాంప్ ఆఫీస్ పేరిట వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగానికి ముఖ్యమంత్రి సిద్ధమయ్యారని విమర్శించారు.



ప్రతీ అడుగు ప్రజల కోసం పాదయాత్రలో భాగంగా 35వ రోజు బుచిరెడ్డిపాలెం మండలం దామరమడుగు గ్రామ పంచాయితీ పరిధిలోని పల్లిపాలెం గ్రామంలో పర్యటించిన కోవూరు నియోజకవర్గ ఇంచార్జీ పోలంరెడ్డి దినేష్ రెడ్డి..

# చంద్రబాబు తోనే అన్ని వర్గాలకు సంక్షేమం సాధ్యం

- టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం) : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశాల మేరకు బాబు తో నేను కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో సీతారామపురం యాదవ బజారులో 50,51 వ బూత్ లో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీరాం తాతయ్య పర్యటించారు. ఎటువంటి ఆధారాలు లేని కేసులో నారా చంద్రబాబునాయుడుని ఇరికించి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతుందని, ఈ కేసులో చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం ఎటువంటి నేరం నిరూపించలేదని ప్రజలకు తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను స్థానిక తెదేపా నేతలతో కలిసి ప్రజలకు పంపిణీ చేశారు. ఆయనతోపాటు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్ కూడా ఉన్నారు.

ఈ సందర్బంగా తాతయ్య మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడుముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాలు ప్రజలకు సంక్షేమం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, వై వి ఎస్ రెడ్డి, ఎలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, షేక్ సత్తార్, పేరం శైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, షేక్ సఊద్ అన్వర్, కొర్రకూటి వెంకటేశ్వర్లు, కొర్రకూటి సైదులు, మారేపల్లి శౌరి, కటికల అనిల్, మల్లెల కొండ,మొగిలి శ్రీనివాసరావు, షేక్ జమీర్,చింతల పుల్లయ్య, షేక్ అక్బర్, షేక్ మహబూబ్, గంజనబోయిన శ్రీను, దేవనబోయిన బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల బతుకులపై వైసీపీ జేసీబీలు



మంగళగిరి (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల, సానుభూతిపరుల ఇళ్ళు, బడ్డీ కొట్లే లక్ష్యం గా ఆళ్ళ రామకృష్ణ రెడ్డి మంగళగిరి నియోజకవర్గం లో అరాచకం కొనసాగిస్తున్నారు. తాడేపల్లి మండలం, పెనుమాక గ్రామంలో గత 25 సంవత్సరాల నుండి టీడీపీ సానుభూతిపరులు పలగాని శ్రీనివాసరావు బడ్డీ కొట్టు.. రోడ్డు మార్జిన్ దాటి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉన్నా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆళ్ళ రామకృష్ణ రెడ్డి తొలగించాడు, పోలీసులను పంపి గ్రామంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. ఇక్కడే వైసీపీ నాయకుడు 3 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని అక్రమించి, నిర్మాణం చేసినా ఎలాంటి చర్యలు లేవు.

పేదల బతుకులపై ఆర్కే తన అధికార మదాన్ని చూపుతున్నాడు. నియోజకవర్గంలో ప్రతి రోజు ఎదో ఒకచోట ఇలా పేదవాడి జీవనోపాధి పై జగన్ జేసీబీ లు దాడి చేస్తూనే ఉన్నాయి.

## చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు : సౌమ్య

నందిగామ (చైతన్యరథం): నారా చంద్రబాబు నాయుడు అరోగ్య సమస్యలు విని ప్రజలు ఆందోళనకు గురయ్యారు. తిరిగి ఆయన ఆరోగ్యం కోలుకోవాలని పూర్తి ఆయురారోగ్యా లతో ప్రజాక్షేత్రంలోకి రావాలని మనస్ఫూర్తిగా ప్రజలు వేచి చూస్తున్నారు. ఇందుకుగాను నందిగామ మండలం అంబారుపేట శ్రీ సత్తెమ్మ తల్లి దేవాలయంలో శనివారం నాడు ఉదయం తెదేపా మహిళా నేతలతో కలిసి ప్రత్యేక పూజలలో పాల్గొని అమ్మవారి ప్రసాదాలను తీసుకుని మహిళా తెదేపా నేతల బృందంతో కలిసి నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలుసుకోవడానికి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య రాజమండ్రి బయలుదేరినారు.



## చంద్రబాబు నాయుడుని
# మెరుగైన వైద్యం కోసం ఎయిమ్స్‌కి తరలించాలి

- టీఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు డిమాండ్



**విజయవాడ (చైతన్యరథం) :** చంద్రబాబు నాయుడుకి ఏ చిన్న హాని జరిగిన దానికి పూర్తి బాధ్యత జగన్మోహన్ రెడ్డి, వైసిపి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుంది అని టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు పేర్కొన్నారు. తెలుగుదేశం సెంట్రల్ నియోజకవర్గ తెలుగు దేశం పార్టి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 73సంవత్స రాల వయస్సు కలిగిన చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులో అరెస్ట్ చేసి 36రోజులుగా అపరిశుభ్రంగా వున్న జైలు పరిసర ప్రాంతాలలో నిర్బంధించి అనారోగ్యానికి కారణం అయ్యే విదంగా చర్యలు ఉన్నాయి అని ఆయన అన్నారు చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి రాజమండ్రి సెంట్రల్ జైల్ లో చంద్రబాబు నాయుడుని కలిసినప్పుడు ఆయన బరువు తగ్గినట్లుగా, బలహీన పడినట్టుగా, స్కిన్ అలర్జీ వచ్చినట్టుగా ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. దీనితో ఆయన ఆరోగ్యానికి ఆయన ప్రాణాలకు ముప్పు ఉందని తెలుగు ప్రజలు అందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అని ఆయన అన్నారు. కోర్ట్ ఆదేశాలను జైళ్ల శాఖ నిబంధనలు ని పూర్తిగా ఏ మాత్రం ఈ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఒక పథకం ప్రకారం చంద్రబాబుని అనారోగ్యం పాలు చేసి ఆయన ప్రాణాలకు ముప్పు కలిగేలా ఈ ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణ రెడ్డి సిగ్గు శరం లేకుండా ఒక బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడి మీద ఆయన ఆరోగ్యం మీద అవాకులు చెవాకులు పేలుతు హేళన చేసే విదంగా మాట్లాడడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అని ఆయన అన్నారు. ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగువాడు ఆయన ఆరోగ్యం గురించి ఆయన భద్రత గురించి తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్న ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆయన తెలియచేశారు. జగన్ రెడ్డికి వైసీపీ ప్రభుత్వానికి పోయే కాలం దగ్గర పడింది అని చంద్రబాబు భద్రతకు ఆరోగ్యానికి ఎలాంటి ముప్పు కలిగిన పూర్తిగా వైసీపీ ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. ఆయనకు ఏమైనా జరిగితే మిమ్మల్ని 5కోట్ల ఆంధ్ర ప్రజలు పునాదులతో సహా పెకిలించి ఈ రాష్ట్రం నుండి తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారు అని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ తెలుగుదేశం పార్టి సీనియర్ నాయకులు దాసరి కనకరావు సూర్య కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు

- ప్రత్తిపాటి సమక్షంలో పలు కుటుంబాలు టీడీపీలో చేరిక

చిలకలూరిపేట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోను ఇంటింటికీ చేర్చాలన్నారు. చిలకలూరిపేట పట్టణానికి చెందిన పలువురు ప్రత్తిపాటి సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు.

తెదేపా బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు పుల్లారావు ఆధ్వర్యంలో వడ్డెర కాలనీకి చెందిన తన్నీరు గోపితో పాటు మరో 10 కుటుంబాలు తెదేపాలో చేరాయి. వీరికి స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా పాలనలో ఆంధ్రప్రదేశ్ ఎలా మోసపోయిందో ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు.



## బాబు కోసం మోకాళ్లపైనే చర్చి మెట్లెక్కిన విభిన్న ప్రతిభావంతుడు



**పల్నాడు (చైతన్యరథం) :** టీడీపీ అధినేత చంద్రబాబు జైలు నుండి త్వరగా విడుదల కావాలంటూ టీడీపీ రాష్ట్ర విబిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు పూదోట సునీల్ వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. నాదెండ్ల మండలం కనపర్రు బాలయేసు చర్చిలో మోకాళ్లపై నడిచి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. రోడ్డు మీద నుంచి చర్చిలోకి మోకాళ్లపైనే నడిచారు. తమ నాయకుడు చంద్రబాబు పట్ల తన అభిమానాన్ని పూదోట సునీల్ మరోసారి రుజువు చేసుకున్నారు.

## పంట పొలాలు సందర్శించిన ఆలపాటి రాజా



**తెనాలి (చైతన్యరథం) :** తెనాలి మండలం కొలకలూరు, కాజీపేట, హాఫ్‌పేట గ్రామ పరిసర ప్రాంతా ల్లో సరిగా నీరు అందక ఇబ్బంది పడుతున్న రైతులు వారి పంట పొలాలు సందర్శించి, రైతులను పడుతున్న ఇబ్బంది మాజీ మంత్రి ఆలపాటి రాజా అడిగి తెలుసు కున్నారు. సరిగ్గా నీరు అందక పంటపొలాలు ఎండిపోతు న్నాయని రైతులు వాపోయారు. జగన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు సకాలంలో సాగునీరు అందించకుండా వేధిస్తోందని ఆలపాటి రాజా విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ, జనసేన నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెనాలి పట్టణం బోస్ రోడ్డులోని స్వరాజ్ థియేటర్ వద్ద బాబుతో నేను కార్యక్రమంలో భాగం గా టిడిపి కార్యకర్తలు, నాయకులు చేపట్టిన నిరసన దీక్షలో ఆలపాటి రాజా పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యతలేని ఆహారం

- పట్టించుకోని ప్రభుత్వం... పౌష్టిక ఆహారంలో పాము కళేబరాలు
- మండిపడ్డ ఎన్టీఆర్ టీడీపీ అంగన్వాడీ డ్వాక్రా ప్రధాన కార్యదర్శి గద్దె రాజ్యలక్ష్మీ



విజయవాడ (చైతన్యరథం): అంగన్వాడి బాలింతలకు ఇచ్చే పౌష్టిక ఆహారంలో పాము కళేబరం రావడం జగన్ రెడ్డి చేతకాని పాలనకు నిదర్శనమని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అంగన్వాడీ, డ్వాక్రా ప్రధాన కార్యదర్శి గద్దె రాజ్యలక్ష్మి మండిపడ్డారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఇటీవల చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం శాంతినగర్ అంగన్వాడీలో బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారంలో పాము కళేబరం రావటం, చిత్తూరులో చిన్న పిల్లవాడు కోడిగుడ్డు తిని చనిపోవడం చూస్తే అంగన్వాడిలకు సరఫరా చేసే సరుకు ఎంతటి నాణ్యతతో ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. అంగన్వాడి కేంద్రాలకు అపరిశుభ్రమైన ఆహారం పంపిణీ జరుగుతుందని అనేసార్లు వార్తలు వచ్చిన ఇప్పటి వరకు సంబంధిత మంత్రి ఉషశ్రీ చరణ్ స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులకు వారి శాఖలో జరిగే అవకతవకలపై అవగాహన ఉందా? అని ఆమె ప్రశ్నించారు. ఏ శాఖకు ఏ మంత్రి ఉన్నారో రాష్ట్ర ప్రజలకు అర్థం కావట్లేదని, ఎంతసేపు తెలుగుదేశం పార్టీ నాయకులు తిట్టడానికే వారికి సమయం సరిపోవడం లేదన్నారు. అంగన్వాడి కేంద్రాలు జగన్‌రెడ్డి పాలన లో నిర్వీర్యం అయిపోయాయని, సకల శాఖ మంత్రి సజ్జలు అన్ని విషయాలు గురించి మాట్లాడుతుంటే ఇంక మిగతా మంత్రులు ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. జగన్ రాష్ట్రాన్ని దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఏవిధమైన అభివృద్ధి కార్యక్రమాలు ఇంత వరకు చేయలేదని, దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా అంగన్వాడి, డ్వాక్రా సభ్యులు అరె మాధవి, జి.మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు ఆరోగ్యం కోలుకోవాలని,
# త్వరగా నిర్ధోషిగా బయటకు రావాలంటూ బాప్టిస్ట్ చర్చిలో ప్రార్ధనలు



మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు నుంచి ఆయన కడిగిన ముత్యంలా బయటకు రావాలని, ఆయన ఆరోగ్యం కోలుకోవాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ మంగళగిరి మండలం, నిడమర్రు గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చిలో టీడీపీ నాయకులు పార్ధనలు నిర్వహించారు. క్రిస్టియన్ సెల్ నాయకులు, గ్రామ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు యర్రగుంట్ల భాగ్యరావు మాట్లాడుతూ మహానుభావులు సాధించిన స్వాతంత్ర్యం ఏపీలో కాలరాయబడుతున్నదన్నారు. బీఆర్ అంబేడ్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులు నేడు హరించబడుతున్నాయన్నారు. ఎవరూ స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవని, భావాలను కూడా వెలిబుచ్చుకునే అవకాశాలు లేకుండా పోయాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ చంద్రబాబుకు మద్దతుగా నిలుస్తున్నారని, ఆయన త్వరలోనే నిర్ధోషిగా బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకటరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుర్రా బ్రహ్మం, గ్రామ ప్రధాన కార్యదర్శి కట్టెపోగు శ్రీనివాసరావు, గండ్రాల లక్ష్మణ్ రావు, గుండెపోగు మణిక్యరావు, సంఘస్తులు ప్రత్తిపాటి వసంత కుమారి, కట్టెపోగు భారతి, కట్టెపోగు రోజి కుమారి, చిలక సుజాత, గాజులవర్తి మల్లీశ్వరి, తోటపాలెం కుమారి, కట్టెపోగు వీరమ్మ, గాజులవర్తి సామ్రాజ్యం, కట్టెపోగు చిన్నమ్మాయి, కట్టెపోగు మేరీ, కట్టెపోగు ఏసుమ్మ, కట్టెపోగు జ్యోతి, చావల మరియమ్మ, చలివేంద్రం మల్లీశ్వరి, దున్నశిరీష,ప్రత్తిపాటి కమల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరిని కలిసిన దాసరి శ్యామ్ చంద్ర శేషు



రాజమండ్రి (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైల్లో పెట్టించి పైశాచిక ఆనందం పొందుతుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు వ్యాఖ్యానించారు. శనివారం రాజమండ్రిలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని పార్టీ టీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావుతో కలిసి పరామర్శించారు. నారా కుటుంబానికి తామంతా అండగా ఉంటామని నారా భువనేశ్వరికి సంఘీభావం తెలిపి ధైర్యం చెప్పారు. ఎటువంటి ఆధారాలు లేని కేసులో 34 రోజులుగా చంద్రబాబును జైల్లో ఉంచారని, ఆధారాలు లేని కేసుల నుంచి చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావడం ఖాయమన్నారు. చంద్రబాబు అరెస్టును ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు, కార్యకర్తలు ఖండిస్తున్నారని, ప్రజల్లో ఆయన పట్ల అచంచల విశ్వాసం ఉందని అన్నారు. చంద్రబాబుకు ఆ భగవంతుడు ఆరోగ్యా న్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నామని చెప్పారు. ఆయన ఏ తప్పు చేయకుండానే అరెస్టు చేసి ఇబ్బందుల కు గురి చేస్తున్నారని అన్నారు. నారా భువనేశ్వరిని కలిసిన వారిలో మల్లిపూడి నవీన్, తాళ్లూరి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కందుకూరి ద్రోహి మహీధర్‌రెడ్డి

- విచ్చలవిడి అవినీతి, అక్రమాలకు ఆయనే కేరాఫ్ అడ్రస్..
- ఎమ్మెల్యేకి తెలియకుండానే ఇసుక, మట్టి దోచుకెళుతున్నారా ?
- 2024లో నిన్ను ఓడించి, ఇంటికి పంపిస్తా : ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు (చైతన్యరథం): నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లా నుంచి వేరు చేసిన విషయంలో, ప్రజలకు తీరని అన్యాయం చేసిన ద్రోహి మానుగుంట మహీధర్ రెడ్డి అని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఆ విషయంలో ఆయనను కందుకూరు ప్రజలు ఎప్పటికీ క్షమించరని, రాబోయే ఎన్నికలలో ఆయనకు బుద్ధి చెప్పబోతున్నారని స్పష్టం చేశారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన నాగేశ్వరరావు, ఎమ్మెల్యే వ్యవహార శైలిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మీ అవినీతికి సాక్షాలివిగో అంటూ పత్రికలలో వచ్చిన కథనాలను మీడియా ముందు చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 30 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే మహీధర్ రెడ్డి, 50 ఏళ్ల చరిత్రలో ఎవరూ చేయలేనంతగా, కందుకూరు ప్రజలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపడంలో ఎమ్మెల్యే తెర వెనుక కథ నడిపారని విమర్శించారు. కేవలం ఎమ్మెల్యే ఆర్థిక ప్రయోజనాల కోసమే ప్రజలకు అన్యాయం చేశారని అన్నారు. మహీధర్ రెడ్డి రాజకీయ జీవితంలో కేవలం ఆయన, ఆయన అనుచరులు మాత్రమే బాగుపడ్డారు తప్ప, ప్రజలకు జరిగిన మేలు ఏమీ లేదన్నారు.

స్వప్రయోజనాల కోసం ఎన్నికల సమయంలో కొన్ని సామాజిక వర్గాలను రెచ్చగొట్టడం, గొడవలు సృష్టించి లబ్ధి పొందడం మహీధర్ రెడ్డి కి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఎమ్మెల్యే రాజకీయ క్రీడలో వెంకటాద్రి పాలెం లాంటి అనేక గ్రామాలు ఎంతో నష్టపోయాయని, ఆ విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. గతంలో కందుకూరు మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన బీసీ వర్గానికి చెందిన బూర్సు మాలకొండయ్యను, ఇదే పెద్దమనిషి ఎన్ని ముప్పు తిప్పలు పెట్టారో, అప్పట్లో అందరూ గమనించారని చెప్పారు. మున్సిపాలిటీకి ఇన్నేళ్ల నుంచి ఎందుకు ఎన్నికలు జరగడం లేదో, అందుకు ఎవరు అడ్డుపడుతున్నారో ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 1994లో రాళ్లపాడు ప్రాజెక్టు ఎందుకు తెగిపోయిందో, దాని వెనుక ఎవరి హస్తం ఉందో ప్రజలు ఇంకా మరిచిపోలేదని నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. రాజకీయంగా తమను ప్రశ్నించే ముందు, ఎమ్మెల్యే ఏ పార్టీ నుంచి ఏ పార్టీలోకి, ఎలా వచ్చారో గుర్తు చేసుకుంటే మంచిదని నాగేశ్వరరావు హితవు పలికారు. పైకి సచ్ఛీలుడుగా నటిస్తూ, తీయని మాటలు చెబుతూ, తెరవెనుక గుట్టుచప్పుడు కాకుండా అవినీతి సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. జగనన్న కాలనీల పేరుతో వైసీపీ నేతలు కోట్లు దోచుకుతిన్నారని, వారంతా భవిష్యత్తులో జైలుకు పోక తప్పదని నాగేశ్వరరావు హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసి, ప్రజల సహకారంతో మహీధర్ రెడ్డిని ఓడించి ఇంటికి పంపిస్తానని నాగేశ్వరరావు స్పష్టం చేశారు..

## చంద్రబాబుని కాపాడుకోవాలిసిన బాధ్యత మనందరిది

- గన్నవరం నియోజవర్గ టీడీపీ ఇంఛార్జి యార్లగడ్డ వెంకట్రావు
- గ్రామాల్లో టీడీపీ బలోపేతం కోసం బూత్ లెవల్‌లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలి - వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు అధ్యక్షతన శనివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో పార్టీ సీనియర్ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులతో పరిచయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మల్లవల్లి గ్రామానికి చేరుకున్న నేపథ్యంలో సొంత స్థలంలో జామ తోటను నరికి క్యాంప్ సైట్ ను అందించినందుకు అక్కినేని కృష్ణాజీకి వెంకట్రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం వెంకట్రావు మాట్లాడుతూ... 5 కోట్ల గుండెచప్పుడు మన చంద్రబాబుని కాపాడుకోవాలిసిన బాధ్యత మనందరిపైన ఉందని, చంద్రబాబుకు ఏదైనా జరిగితే సీఎం జగన్ బాధ్యత వహించాలన్నారు. చంద్రబాబు ఆరోగ్యం కుదుటపడి విడుదల అయ్యేవరకు పూజలు, ప్రార్థనలు, పోరాటాలు కొనసాగించాలని దిశానిర్దేశం చేశారు. అలాగే, గ్రామాల్లో టీడీపీ బలోపేతం కోసం బూత్ లెవల్‌లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసే విధంగా, వాటిని సరిచేసే విధంగా చూడాలని, పార్టీని బలోపేతం చేస్తూ బూత్ లో గెలిచే విధంగా కష్టపడి పనిచేయాలని, జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఓటు వేయడానికి నిర్ణయించుకున్నారని తెలిపారు. ప్రజలు టీడీపీ వైపు మరల్చుకొని చంద్రబాబు సారథ్యంలో టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి అందరూ సమిష్టిగా కష్టపడి పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును వెంటనే కార్పొరేట్ ఆస్పత్రికి తరలించాలి

- చంద్రబాబుకు ఏం జరిగినా జగనే బాధ్యుడు : టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం వెంటనే శ్రద్ధ వహించి చంద్రబాబును ఆరోగ్య రీత్యా ప్రైవేటు కార్పొరేట్ ఆస్పత్రులకు తరలించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు. అమరావతిలో ఆయన శనివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాజకీయాలు ఎలా ఉన్నా మానవత్వంతో చంద్రబాబు ఆరోగ్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని ఆయనకు ప్రభుత్వం మెరుగైన చికిత్సను అందించాలని, దేశ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలంతా చంద్రబాబు ఆరోగ్యం ఎలా ఉందని వాకబు చేస్తున్నారని ఆయన తెలిపారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితులపై జైళ్ల శాఖ డీఐజీ తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన వైద్య నివేదికను డీఐజీ వెల్లడించడంలేదని ఆయన ఆరోపించారు. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయకపోయినా ప్రభుత్వం 36 రోజులుగా రాజకీయ కక్షతో జైలులో పెట్టి హింసిస్తున్నారని ఆయన ఆరోపించారు. చంద్రబాబుకు ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికి ఎందుకు తప్పుదోవ పట్టిస్తున్నారని చంద్రబాబుకు మెరుగైన చికిత్సను ఎందుకు అందించడంలేదని ప్రశ్నించారు. చంద్రబాబు ఆరోగ్య విషయంలో కేంద్రం చొరవ తీసుకోవాలి.

రాష్ట్ర ప్రభుత్వానికి తగిన డైరెక్షన్ ఇవ్వాలి. గంట గంటకు మెడికల్ బులిటెన్ విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### చంద్రబాబుకు మెరుగైన వైద్యం
## అందించాలని నెల్లూరు ఒండికాలిపై నిలబడి నిరసన

- ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో కార్యకర్తల ఆందోళన

నెల్లూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత ఆరోగ్యంపై వస్తున్న వార్తలు తమను ఎంతో కలిచివేస్తుందని, చంద్రబాబును వెంటనే మెరుగైన వైద్యం కోసం ఏయిమ్స్ లేదా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తీసుకువెళ్లాలని కోరుతూ నెల్లూరులో పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ఒంటికాలిపై నిల్చుని నిరసన తెలిపారు. 73 ఏళ్ల వయస్సులో ఉన్న వ్యక్తిని అన్యాయంగా, అక్రమంగా కేసుల్లో ఇరికించి జగన్మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని, జగన్ రెడ్డికి నిజంగా దమ్ము, నెత్తురు, రోషం, పౌరుషం ఉంటే నిజాయతీగా ఎన్నికల్లో పోటీ చేయాలని ధర్మవరం సుబ్బారావు సవాల్ చేశారు. చంద్రబాబు పేరు చెబితే వైసీపీ నేతలు ప్యాంట్లు తడుపుకుంటున్నారని, బాబును అక్రమంగా అరెస్టు చేసి 34 రోజులు గడుస్తున్నా ఇంత వరకు ప్రభుత్వం ఒక్క ఆధారం కూడా నిరూపించలేకపోయిందన్నారు. రూ.43 వేల కోట్లు ప్రజాధనం దోచుకున్న జగన్ పై అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని, జగన్ సొంత బాబాయిని చంపిన కేసులో ఇంత వరకు దోషుల్ని పట్టుకోలేని చేతగానీ వ్యక్తి జగన్ అని అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలోని వ్యవస్థలు సర్వనాశనమైయ్యాయని, వ్యవస్థలను పక్కదారి పట్టించి జగన్ అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాన్ని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ఆయనకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కుమార్ , కల్వకుంట భాస్కర్ , రాళ్ల సురేష్ , రమణయ్య , ఆనంద్ ,సాదన రత్నం , వజ్రావతమ్మ , సరోజనమ్మ , పవిత్ర , మోపూరు క్రిష్టయ్య , రెహమాన్ సార్ ఆర్కాట్ శ్రీనివాసులు , కంచి క్రిష్ణ , మన్నార్ స్వామి , సిద్ధకళాచారి , పొంగావనం శివ , పదవి రత్నం , శేషయ్య , చిన్నబ్బాయి , జయంత్ , సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# 'అపరేషన్ అజయ్' లో భాగంగా రెండో విమానం రాక

## - ఇజ్రాయెల్ నుండి క్షేమంగా వచ్చిన మరో 235 మంది భారతీయులు



ఢిల్లీ: ఇజ్రాయెల్-హమాస్‌మధ్య జరుగుతున్న యుద్ధంలో చిక్కుకుపోయిన 447 మంది భారతీయులను 'అపరేషన్ అజయ్' కింద తిరిగి తీసుకువచ్చేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలు సక్సెస్ అవుతున్నాయి. 212 మందితో టెల్ అవీవ్‌లోని బెన్ గురియన్ ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరిన ప్రత్యేక విమానం ఆరు గంటల ప్రయాణం తర్వాతశుక్రవారం తెల్లవారుజామున ఢిల్లీకి చేరుకుంది. తాజాగా 235 మంది ప్రయాణికులతో వచ్చిన రెండో విమానం శనివారం ఢిల్లీలో సేఫ్ గా ల్యాండ్ అయింది. ఈ సందర్భంగా ప్రయాణికులు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వారిని స్వదేశానికి సేఫ్ గా తీసుకురావడంపై విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీ విమానాశ్రయంలో భారతీయ పౌరులకు స్వాగతం పలికిన విదేశాంగ శాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్ సింగ్ ఈ అపరేషన్ కొనసాగుతుందని వెల్లడించారు. "అపరేషన్ అజయ్ కొనసాగిస్తాం. ఇజ్రాయెల్‌లో దాదాపు 18 వేల మంది భారతీయ పౌరులు నివసిస్తున్నారు. తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నవారికి సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నిస్తున్నాం" అని వెల్లడించారు. రెండో ఫ్లైట్‌లో ఎక్కువగా 135 మంది విద్యార్థులు, ఇద్దరు శిశువులు ఉన్నట్లు చెప్పారు. ఆ దేశం నుంచి తాము తిరిగి వస్తామో? లేదో?భయాలు నెలకొన్నాయని.. ఆ టైంలో భారత్ చేసిన అపరేషన్ తో తామంతా తిరిగి వచ్చామని.. ఇందుకు కృషి చేసిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఓ ప్రయాణికుడు తన అనుభవాన్ని షేర్ చేసుకున్నాడు. అక్కడ భయంకర పరిస్థితులు నెలకొన్నాయని.. తాము ప్రాణాలపై ఆశ వదిలేసుకున్న టైంలో భారత ప్రభుత్వం తమ రక్షణ కోసం చర్యలు చేపట్టిందని మరో ప్రయాణికుడు అన్నాడు. ఇజ్రాయెల్ - పాలస్తీనా మధ్య ఉద్రిక్తతలు చల్లారేవరకు అపరేషన్ అజయ్ కొనసాగించాలని కోరాడు.

## పాస్‌పోర్టుల స్కామ్ ముఠా గుట్టు రట్టు

ఢిల్లీ: నకిలీ పాస్ పోర్టులు తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు సీబీఐ అధికారులు. పలు ప్రాంతాల్లో జరిగిన ఈ తనిఖీల్లో సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ దందా ఏళ్లుగా నడుస్తోందని తెలుస్తోంది. విశ్వసనీయంగా తెలిసి సమాచారంతో దాడులు జరిపిన సీబీఐ చాలా మందిపై కేసులు నమోదు చేసింది. వారు తెలిపిన వివరాల ప్రకారం.. సిక్కిం, పశ్చిమ బెంగాల్‌లలో నకిలీ పాస్ పోర్టులు తయారు చేస్తున్నారన్న సమాచారంతో సీబీఐ అధికారులు రంగంలోకి దిగారు.ఆయా రాష్ట్రాల్లో 50 ప్రాంతాల్లో ఏక కాలంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పీఎస్‌ఎల్‌కే సీనియర్ సూపరింటెండెంట్‌తో పాటు ఓ మధ్యవర్తి కూడా పట్టుబడ్డారని పోలీసులు తెలిపారు. నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా పాస్‌పోర్ట్‌లు తయారు చేస్తున్నారన్న ఆరోపణలతో ప్రభుత్వ అధికారులు, ప్రైవేట్ వ్యక్తులతో సహా 24 మందిపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఎఫ్ఐఆర్‌లో 16 మంది అధికారులతో సహా 24 మంది వ్యక్తుల పేర్లు ఉన్నాయి, వారు లంచాలకు బదులుగా అనర్హులకు, నాన్-రెసిడెంట్‌లకు నకిలీ పత్రాల ఆధారంగా పాస్‌పోర్ట్‌లు జారీ చేశారని పోలీసులు వెల్లడించారు. ఈ సోదాలు కోల్‌కతా, సిలిగురి, గ్యాంగ్‌టక్ తదితర ప్రాంతాల్లో జరిగినట్లు తెలుస్తోంది.




## అక్టోబర్ 18 వరకు
# ఇజ్రాయెల్‌కు భారత విమానాలు రద్దు



ఢిల్లీ: ఇజ్రాయెల్ లోని ముఖ్య పట్టణాల్లో ఒకటైన టెల్ అవివ్ కు అక్టోబర్ 14 వరకు విమానాల రాకపోకల్ని నిలిపేస్తున్నట్లు ప్రకటించిన ఎయిర్ ఇండియా తాజాగా రద్దు తేదీని పొడగించింది. ఇజ్రాయెల్ - పాలస్తీనా మధ్య జరుగుతున్న భీకర పోరులో ఆ ప్రాంతాలు ప్రస్తుతానికి నివాసయోగ్యం కాదని అధికారులు హెచ్చరికల నేపథ్యంలో ఈ టైంలో ఇండియన్స్ అక్కడికి వెళ్లడం మంచిది కాదని భావించిన ఎయిర్ ఇండియా ఫ్లైట్స్ రద్దు చేస్తున్నట్లు గతంలోనే ప్రకటించింది. తాజాగా ఆ రద్దు తేదీని అక్టోబర్ 18వరకు పొడగించింది. ఢిల్లీ-టెల్ అవివ్‌ల మధ్య మరో నాలుగు రోజుల పాటు విమానాలు నడవవు. ఆ తరువాత కూడా యుద్ధ పరిస్థితులు ఆగకపోతే దీర్ఘకాలంలో విమానాలు రద్దు అయ్యే ఛాన్స్ ఉందని అధికారులు చెబుతున్నారు. సాధారణంగా ఎయిర్ ఇండియా ఇరు దేశాల మధ్య వారానికి 5 రోజులు విమానాలు నడిపేది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఫ్లైట్స్ నడపడం సాధ్యం కాదని అధికారులు చెబుతున్నారు. ఆపరేషన్ అజయ్ పేరుతో ఇండియన్స్ ని తిరిగి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్వదేశానికి తీసుకొచ్చేందుకు చార్టర్డ్ విమానాలు నడుపుతున్నారు. ఇప్పటికే 400 మంది వరకు ఇండియన్స్ తిరిగి వచ్చారు. ఈ ఆపరేషన్ చాలా రోజుల పాటు కొనసాగుతుందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. ఆ దేశంలో సుమారు 18 వేల మంది వరకు భారతీయులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇజ్రాయెల్ - పాలస్తీనా మధ్య జరుగుతున్న యుద్ధంలో వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు.

## తమిళనాడు నుంచి శ్రీలంకకు ఫెర్రీ సర్వీసు ప్రారంభం




తమిళనాడు : తమిళనాడులోని నాగ పట్నం నుంచి శ్రీలంక లోని జాఫ్నా సమీపం లోని కంకేసంతురై వరకు ప్రయాణికుల ఫెర్రీ సర్వీసును ప్రారంభించడం ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడంలో "నిజంగా పెద్ద అడుగు" అని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ శనివారం అన్నారు. ఫెర్రీ సర్వీస్ ప్రారంభం సందర్భంగా జరిగిన వర్చువల్ వేడుకలో జైశంకర్ మాట్లాడుతూ కనెక్టివిటీ, సహకారం మరియు పరిచయాలపై దృష్టి సారించి, న్యూ ఢిల్లీ దాని సమీప దేశాలకు "ఉదారమైన మరియు దూరదృష్టి గల విధానాన్ని" కలిగి ఉందని అన్నారు. "భవిష్యత్తులో, మేము గ్రిడ్ కనెక్షన్, పైప్‌లైన్‌లు మరియు ఎకనామిక్ కారిడార్‌ను పరిశీలిస్తున్నాము. మరియు శ్రీలంకలోని అందరికీ సమాన గౌరవం మరియు సమాన హక్కులతో జీవించడానికి మద్దతు ఉంటుంది" అని ఆయన చెప్పారు. ద్వీప దేశంలోని తమిళ సమాజం యొక్క ఆకాంక్షలను నెరవేర్చడానికి మరియు దానికి గౌరవం మరియు గౌరవప్రదమైన జీవితాన్ని అందించడానికి భారతదేశం కట్టుబడి ఉందని, జులైలో ఇరుదేశాల నేతలు చేసిన ప్రకటనకు అనుగుణంగా ఫెర్రీ సర్వీసును ప్రారంభించారని అన్నారు. "భారత్ మరియు శ్రీలంక మధ్య ప్రజల-ప్రజల పరిచయాలకు ఇది నిజంగా పెద్ద ముందడుగు. దీనిని ప్రధాని మోడీ మరియు అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే గుర్తించారు" అని జైశంకర్ అన్నారు.

హై-స్పీడ్ ఫెర్రీని షిప్పింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా నిర్వహిస్తుంది. 150 మంది ప్రయాణీకుల సామర్థ్యం ఉంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం నాగపట్నం మరియు కంకేసంతురై మధ్య దాదాపు 60 నాటికల్ మైళ్లు (110 కిమీ) దూరం దాదాపు 3.5 గంటల్లో చేరుకుంటుంది.

## దేశంలోనే అతిచిన్న పోలింగ్ బూత్..ఎక్కడో తెలుసా..?



రాయపూర్: ఎన్నికల్లో అభ్యర్థులు గెలుపోటములకు ఒక్క ఓటు కూడా కీలకమే అవుతుంది. అయితే, ఐదు ఓట్ల కోసం ప్రత్యేకంగా ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేసిన వైనం మీకు తెలుసా? దేశంలోనే అతి చిన్న పోలింగ్ బూత్ ఇది. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఛత్తీస్‌గఢ్ లో ఈ పోలింగ్ బూత్ ఉంది. భూపేష్ బఘెల్ సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో తిరిగి అధికారం కోసం కృషి చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీని కార్నర్ చేసి అధికారంలోకి రావాలని బీజేపీ పట్టుదలగా ఉంది. నవంబర్ 7న ఇక్కడ పోలింగ్ జరుగనుంది.ఛత్తీస్‌గఢ్‌లోని భరత్‌పూర్ సన్హాట్‌లో షెరదాండ్ గ్రామం ఉంది.

15 ఏళ్ల క్రితం అంటే 2008లో ఇద్దరు ఓటర్ల కోసం ఒక గుడిసెలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతో ఈ గ్రామం వెలుగుచూసింది. కొరియా జిల్లా సోన్హట్ బ్లాక్ చంద్ర గ్రామ్ పంచాయతీకి చెందిన డిపెండెంట్ విలేజ్ ఇది. దట్టమైన అడవుల్లోని ఈ షెరదాండ్‌లో కేవలం మూడు ఇళ్లు ఉన్నాయి. 60 ఏళ్ల మహిపాల్ రామ్ అనే వ్యక్తి తన గుడిసెలో ఒంటరిగా ఉంటున్నారు. రెండో ఇంటిలో రామ్‌ప్రసాద్ చెర్వా అనే వ్యక్తి తన భార్య సింగారో, నలుగురు పిల్లలతో ఉంటున్నారు. మూడో ఇంటిలో ద్వసు రాము అనే వ్యక్తి తన భార్య సుమిత్ర, ఒక కుమార్తె, మరో కుమారుడితో ఉంటున్నారు. ఈ మూడిళ్లకు కలిపి ఐదుగురు ఓటర్లు ఉన్నారు. వీరిలో ముగ్గురు మగవాళ్లు, ఇద్దరు ఆడవాళ్లు ఉన్నారు. ఈ ఐదుగురు ఓటర్లలో ద్వసు రాము ఐదేళ్ల క్రితం జష్‌పూర్ నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడ్డాడు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 148వ పోలింగ్ స్టేషన్ వీరికోసమే ఏర్పాటు చేశారు. 2008 నుంచి ఒక గుడిసెలో ఓటింగ్ జరిగేది. ప్రస్తుతం ఇక్కడ పక్కా భవనం నిర్మించారు. కాగా, ఇదే అసెంబ్లీకి చెందిన కాంటోలో 12 మంది ఓటర్లు, రేవలలో 23 ఓటర్లు ఉన్నారు.

## జార్ఖండ్‌లో 800 కేజీల గంజాయి స్వాధీనం




సరైకెలా: జార్ఖండ్‌లోని సెరైకెలా-ఖర్సావాన్ జిల్లాలో ఎనిమిది క్వింటాళ్లకు పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మరియు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు. పక్కా సమాచారం మేరకు ఇచాఘర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి వాహన తనిఖీలు చేపట్టగా, వేగంగా వస్తున్న ట్రైలర్‌ను అడ్డగించినట్లు వారు తెలిపారు. ట్రైలర్ ఆపివేయడంతో, అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు తప్పించుకోవడానికి ప్రయత్నించారని, అయితే వెంబడించడంలో పట్టుకున్నారని పోలీసులు తెలిపారు.

వాహనాన్ని తనిఖీ చేయగా, మత్తుమందు నింపిన 27 బస్తాలు లభించాయని, ఇద్దరినీ అరెస్టు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు సూపరింటెండెంట్ బిమల్ కుమార్ తెలిపారు.ఒక్కో బస్తాలో 30 కిలోల గంజాయి, మొత్తం 810 కిలోలు ఉన్నాయని, వాటి విలువను అంచనా వేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# ఇజ్రాయెల్‌తో ఒప్పంద చర్చలు నిలిపివేత

## సౌదీ అరేబియా కీలక నిర్ణయం

రియాద్: ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో సౌదీ అరేబియా కీలక నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్‌తో సత్సంబంధాలు ఏర్పరుచుకోవడానికి ప్రారంభించిన చర్చలకు బ్రేక్ వేసినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్‌తో ఒప్పంద చర్చలను నిలిపివేయాలని సౌదీ అరేబియా నిర్ణయించిందని, ఇదే విషయాన్ని అమెరికా అధికారులకు సౌదీ అరేబియా తెలిపిందని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. గత కొన్నేళ్లుగా అరబ్‌లీగ్‌తో సత్సంబంధాలు ఏర్పరుచుకోవడానికి ఇజ్రాయెల్ తన వంతు ప్రయత్నం చేస్తూనే ఉంది. 1979లో ఈజిప్టుతో సత్సంబంధాలు ఏర్పరుచుకుంది. ఇటీవల కాలంలో యుఏఇ, బహ్రెయిన్ ఆ దేశంతో ఒప్పందం చేసుకున్నాయి. తాజా ఆ జాబితాలో సౌదీ అరేబియాను చేర్చే ప్రయత్నం అగ్రరాజ్యం అమెరికా చేసింది. యుద్ధం ప్రారంభానికి కొద్ది రోజుల ముందు సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకోవడానికి ఇజ్రాయెల్-సౌదీ అరేబియా దేశాలు ముందుకు



వచ్చాయి. ఇందుకు అమెరికా మధ్య వర్తిత్వం వహించింది.

సరిగ్గా ఈ పరిణామమే ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధానికి కారణమై ఉంటుందనే విశ్లేషణలు వస్తున్నాయి. అరబ్‌లీగ్‌లో కీలక దేశమైన సౌదీ అరేబియా ఇజ్రాయెల్‌తో సంబంధాలను పెట్టుకుంటే అది మొత్తం అరబ్ ప్రాంతంపై ప్రభావం చూపుతుంది. మిగతా దేశాలు కూడా అదే దారిలో పయనించే అవకాశముంది. ఇది పాలస్తీనాకు సమస్యగా మారే అవకాశముంది. దీంతో హమాస్ యుద్ధాన్ని ప్రారంభించిందని, పాలస్తీనాకు మద్దతుగా ఉండే అరబ్ దేశాలకు ఇది భావోద్వేగ అంశం కావడంతో అనుకున్నట్లుగానే సౌదీ అరేబియా వెనకడుగు వేసింది.

# కెనడాలో నివాసమున్న భారత పౌరులకు ఊరట

- తల్లితండ్రుల నివాసం ఇక సులభం




ఒట్టావా: కెనడాలో నివాసం ఉంటున్న భారత పౌరులకు ఊరట కలిగేలా అక్కడి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తమ తల్లితండ్రులతో మరింత కాలం గడిపేందుకు వెసులుబాటు కల్పించింది. కెనడాలో ఎక్కువ కాలం పాటు తమతో నివాసం ఉండేలా సూపర్ వీసా నిబంధనల్లో మార్పులు చేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ 15వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది. కెనడాలో పౌరులు, కెనడాలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకున్న తల్లిదండ్రులు, నానమ్మ, తాతయ్యలు, తాత్కాలికంగా నివసించేందుకు ఉద్దేశించిన వీసానే సూపర్ వీసా. ఈ వీసాతో పదేళ్ల పాటు తమ మనవళ్ళు, పిల్లలతో కెనడాలో నివాసం ఉండవచ్చు.

గతంలో ఒకసారి ప్రవేశానికి గరిష్ఠంగా రెండేళ్ల నివాసం మాత్రమే ఉండేది. ఇప్పుడు దాన్ని ఐదేళ్లకు పెంచారు. సాధారణంగా విజిటర్ వీసా మీద వస్తే గరిష్ఠంగా ఆరు నెలల పాటు మాత్రమే నివాసముండే అవకాశం ఉండేది. ఎక్కువ కాలం ఉండాలంటే ఈ వీసాను పొడిగించుకోవాలి. మళ్లీ ఫీజులు చెల్లించుకోవాలి. అలా కాకుండా దీర్ఘకాలంగా ఉండేందుకు ఉపయోగపడేదే సూపర్ వీసా. జీవిత భాగస్వామి తల్లిండ్రులు, వారి గ్రాండ్ పేరేంట్స్‌ను కూడా ఆహ్వానించవచ్చు. అయితే కెనడాలో నివాసం ఉండేవారికి హెల్త్ ఇన్సూరెన్స్ తప్పనిసరి. అలాగే నివాసం ఉండే వ్యక్తుల అవసరాలు తీర్చగలిగే శక్తి నివాసం కల్పించే వ్యక్తికి ఉందని ఆధారాలు చూపించాలి.

# టీచర్ హత్య నేపథ్యంలో ఫ్రాన్స్‌లో భద్రత పెంపు




పారిస్: ఫ్రాన్స్‌లోని స్కూల్‌లో ఇస్లామిక్ రాడికలైజేషన్‌కు పాల్పడినట్లు అనుమానిస్తున్న మాజీ విద్యార్థి ఉపాధ్యాయుడిని హత్య చేయడంతో ఫ్రెంచ్ అధికారులు చాలా అప్రమత్తంగా ఉన్నారు. దేశవ్యాప్తంగా భద్రతను పెంచడానికి 7,000 మంది సైనికులను సమీకరించమన్నారు.

అరాస్ నగరంలోని గంబెట్టా-కార్నోట్ స్కూల్‌లో కత్తితో సాయుధులైన నిందితులు ఉపాధ్యాయుడిని పొడిచి చంపి, మరో ముగ్గురిని గాయపరిచారు. ఈ సంఘటన ఉగ్రవాద చర్య అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. 2020లో మహ్మద్ ప్రవక్త యొక్క వివాదాస్పద కార్టూన్‌లను తన విద్యార్థులకు చూపించినందుకు చంపబడిన ఉపాధ్యాయుడు శామ్యూల్ పాటీ యొక్క శిరచ్ఛేదం యొక్క బాధాకరమైన జ్ఞాపకాలను తిరిగి తెస్తుంది.

అనుమానిత దాడి చేసిన వ్యక్తి చెచెన్ మూలానికి చెందినవాడు. అతను పాఠశాలలో చదివాడు మరియు రాడికలైజేషన్ కోసం నిఘా సంస్థలచే నిఘాలో ఉన్నాడు. న్యాయవాదుల ప్రకారం, అతను ప్రస్తుతం అనేక మందితో పాటు కస్టడీలో ఉన్నాడు. మొదట ఘటనాస్థలికి చేరుకున్న పోలీసు అధికారి సిల్వైన్ హమ్మీ మాట్లాడుతూ, దాడి చేసిన వ్యక్తి పాఠశాల పూర్వ విద్యార్థి అని, అతను దాడి ప్రారంభించినప్పుడు 'అల్లాహు అక్బర్' అని అరిచాడు. మరణించిన వ్యక్తిని 11-18 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులను చేర్చుకునే గాంబెట్టా-కార్నోట్ పాఠశాలలో ఫ్రెంచ్ భాషా ఉపాధ్యాయుడు డొమినిక్ బెర్నార్డ్‌గా గుర్తించారు. మరో టీచర్, క్లీనింగ్ వర్కర్ మరియు సెక్యూరిటీ గార్డు కత్తిపోట్లతో గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని పోలీసులు మరియు ఉగ్రవాద నిరోధక ప్రాసిక్యూటర్ తెలిపారు.

ఈ సంఘటన తర్వాత, ఫ్రెంచ్ ప్రభుత్వం జాతీయ ముప్పు హెచ్చరికను జారీ చేసింది. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ భద్రత మరియు అప్రమత్తతను పెంచడానికి తదుపరి నోటీసు వచ్చే వరకు సోమవారం రాత్రికి దేశవ్యాప్తంగా 7,000 మంది సైనికులను మోహరించాలని ఆదేశించినట్లు అతని కార్యాలయం తెలిపింది. "ఉగ్రవాదానికి లొంగిపోకూడదు. మనల్ని ఏదీ విభజించనివ్వకూడదు మరియు అజ్ఞానానికి వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటానికి పాఠశాలలు మరియు విజ్ఞాన ప్రసారం గుండెకాయ అని మనం గుర్తుంచుకోవాలి" అని ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ అన్నారు.

# ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో 1300 భవనాలు నేలమట్టం..2215 మంది మృతి

గాజా: హమాస్ మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ సైన్యం జరుపుతున్న వరుస దాడులతో గాజా గజగజలాడుతోంది. గత వారం రోజులుగా ఇజ్రాయెల్ వైమానిక దళం జరుపుతున్న దాడులతో గాజా కకావికలమౌతోంది. పెద్ద పెద్ద భవంతులు పేకమేడల్లా కూలుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 భవనాలు నేలకూలాయని ఐక్యరాజ్యసమితి తెలిపింది. గాజా ప్రజాపనుల మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం 1324 నివాస, నివాసేతర భవనాలు ఇజ్రాయెల్ దాడుల్లో కుప్పకూలాయి.

వీటిల్లో 5540 ఇళ్లు నామరూపాలు లేకుండా పోయాయి. ఇక మరో 3,743 నివాసాలు మరమ్మత్తులు చేయలేని విధంగా దెబ్బతిన్నాయి. మరో 55 వేల నివాసాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. మరోవైపు ఇజ్రాయెల్ వైమానిక దాడుల కారణంగా రోజురోజుకూ గాజాలో మరణాల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటి వరకు 2215 మంది మరణించినట్లు హమాస్ నియంత్రణలోని ఆరోగ్య శాఖ తెలిపింది. వీరిలో 724 మంది చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. మరో 8714 మంది గాయపడినట్లు వెల్లడించింది.



గడిచిన 24 గంటల్లోనే 126 మంది చిన్నారులు సహా 324 మంది ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది.

# పాకిస్తాన్ అభిమానుల కోసం మేక్ మై ట్రిప్ ఇచ్చిన యాడ్ వివాదస్పదం

లాహోర్: ప్రస్తుతం జరుగుతున్న క్రికెట్ ప్రపంచ కప్ 2023ని చూడటానికి భారతదేశానికి వచ్చిన పాకిస్తానీ అభిమానులను ఉద్దేశించి చేసిన మేక్ మై ట్రిప్ ప్రకటన ఆన్‌లైన్‌లో ఎదురుదెబ్బ తగిలింది. శనివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్ జరుగుతున్న నేపథ్యంలో ఈ యాడ్ పోస్ట్ చేయబడింది. ట్రావెల్ కంపెనీ పాకిస్థానీ అభిమానులకు "హృదయపూర్వకమైన ఆఫర్లను" అందించింది. "పాకిస్తానీ అభిమానులకు బహిరంగ ఆహ్వానం" అని ప్రకటన హెడ్డర్ ఉంది.

"ఒక్క క్షణం వెచ్చించి, మన శత్రుత్వాలను మరచిపోదాం. అన్నింటికంటే, మీరు మమ్మల్ని సందర్శించడం ప్రతిరోజూ కాదు... కాబట్టి భారతీయ సంప్రదాయమైన 'అతిథి దేవో భవ'కు కట్టుబడి ఉంటూ, మేము మీకు కొన్ని హృదయపూర్వక ఆఫర్‌లను అందించాలనుకుంటున్నాము. పాకిస్తాన్ ఓడిపోతే : 10 వికెట్లు లేదా 200 పరుగులు, 50% తగ్గింపు పొందండి. 6 వికెట్లు లేదా 100 పరుగులు, 30% తగ్గింపు పొందండి. 3 వికెట్లు లేదా 50 పరుగులు, 10% తగ్గింపు పొందండి. అని ప్రకటనలో ఇచ్చారు. ఇంటర్నెట్ వినియోగదారులు వెంటనే ప్రకటనను విమర్శిస్తూ, "భయంకరమైనది" అని లేబుల్ చేశారు. "మనది క్రీడా దేశం కాదు! ఎ స్పారింగ్ నేషన్" అని వార్తాపత్రిక ప్రకటన యొక్క చిత్రాన్ని పంచుకుంటూ ఒక వినియోగదారు షేర్ చేసారు.

ఎక్స్ పోస్ట్‌పై స్పందిస్తూ, మరొక వినియోగదారు ఇలా వ్రాశారు, "భయంకరమైనది!! భయంకరమైనది!! కాబట్టి కనీసం నన్ను 'బహిష్కరించడానికి' మరో బ్రాండ్ ... మనం ఏమి అయ్యాము.. భారతీయ అభిమానులకు మరే ఇతర దేశం ఇలా చేస్తుందా? మరియు ఇది పాకిస్తాన్‌పై ఉన్న ప్రేమ గురించి కాదు.. ఇది కేవలం పిల్లలు కూడా చేయని అట!




"మేక్ మై ట్రిప్ బాండ్‌కు దయనీయమైన మార్గం. మీ సృజనాత్మక ఏజెన్సీని మార్చాల్సిన అవసరం ఉంది మరియు మీ బ్రాండ్ సంరక్షకుడిగా కూడా మారాలి" అని మూడవ వినియోగదారు వ్యాఖ్యానించారు. 'ధైర్యపడండి! మేము మనోహరమైన అతిథేయులుగా కూడా ఉండలేము" అని మరొకరు జోడించారు.